టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmoto
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్క్ రోడ్, విజయవాడ-1.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 195

"విశాఖ ఫ్లోర్ మిల్స్" వారి
ప్రఖ్యాతిచెందిన 'నాగబ్రాండ్' మైదా, రవ్వా, తడ్డూపదార్థములకు ఎల్లప్పుడు వాడండి
విశాఖ ఫ్లోర్ మిల్స్

మంగళవారం 20-10-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

కేంద్రం సహాయపడితే ఆంధ్రలో వరదబీభత్సాన్ని అరికట్టడం సాధ్యం

కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

ఒక్కసారి రు 15 కోట్లు ఖర్చుపెడితే సాలీనా రు 10 కోట్ల విలువగల పంట నష్టం తప్పుతుందని వివరణ

('ఆంధ్రపత్రిక ప్రతినిధి') హైదరాబాద్, అక్టోబర్ 19:

"ఏటా మామూలుగా వచ్చే వరదలవల్ల ఆంధ్ర ప్రదేశ్‌లో సాలీనా రు 10 కోట్లు విలువచేసే పైర్లు నష్టమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రు 15 కోట్లు సమకూర్చగలిగితే, కృష్ణా, గోదావరి డెల్టాలో వరదనిరోధక, డ్రెయినేజి పథకాలను అమలు జరుపడంద్వారా పైర్లకు ఇంత తీవ్రంగా సంభవిస్తున్న నష్టాన్ని నివారించడం సాధ్యమవుతుంది." అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ విశదంచేశారు.

జూబిలీ హాలులో రెండు రోజులపాటుజరిగే జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఉపన్యసిస్తూ ముఖ్యమంత్రి పైవిధంగా అన్నారు. వరదలు, ఆహార సమస్యలగూర్చి చర్చించే నిమిత్తము ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యీ సమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎన్. అనంతరామన్, రెవెన్యూబోర్డు సభ్యులు, ఆయాశాఖల అధిపతులు, కార్యదర్శులుకూడా పాల్గొన్నారు.

ఇంజనీర్లను వెమ్మదిగా మందలిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు:

ఏడేండ్ల క్రితం నాగార్జునసాగర్ డాంగ్గర కృష్ణానదిపై నిర్మించిన వంతెన ఏ కారణంచేత కొట్టుకుపోయినప్పటికీ, అది మనకాలాలు జరిగాయనేదానిపై సదభిప్రాయాన్ని కల్పించరు. వరదలవల్ల ఏర్పడిన పరిస్థితి వెదుర్కొడానికిగాను కేంద్ర ప్రభుత్వము నుండి భారీ ఎత్తున సహాయమర్థించడానికి ప్రధానిని కలుసుకోబోతున్నాను. అప్పుడు వంతెన కొట్టుకపోవడానికి కారణం వరదలు అకస్మాత్తుగా రావడమేనని చెప్పుకోవడం అంత సమర్థనీయంగా వుండదు. మనము సంసిద్ధంగా వుండాలి. వీటన్నిటిని మనము ఒక పాఠంగా తీసుకోవాలి. ఇటీవల వచ్చినటువంటి అదిదం పూర్వమైన వరదలు వచ్చినా తట్టుకొనేవిధంగా, సురక్షితమైనవిగా అరిగేమన్ చెరువులను, వంతెనలను యికమీదట మనం ఇంజనీర్లు రూపొందించాలి.

అక్కడక్కడప్పుడు సాధారణ కాలువలు ఇంజనీర్లకంటే మంచి తెలివితేటలను ప్రదర్శిస్తారు. రెండుసార్లు కొట్టుకపోయిన ఒక వంతెనే యిందుకుదాహరణ. వ్యవసాయదారులు వ్యతిరేకించిన, ఆ వంతెనను వలానాచోటనే కట్టాలని ఇంజనీరు పట్టుబట్టారు.

చంద్రవంకదగ్గర కట్టిన 'అండర్ టన్నెల్'లు యింకొంచెం పెద్దగా వుండి వుట్లయితే యీ వర్షాలు జరిగినంత నష్టము జరిగివుండేది కాదని మా చెర్లపల్లెలు అనుకుంటున్నారు. నేను సాంకేతికజ్ఞుణ్ణి కాను. అయినా వారి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను.

మాచెర్లకు కలిగిన నష్టమంతా—పైన ఒక చెరువుకు గండిపడి, క్రిందవున్న ఇంకొక చెరువుకూడా గండిపడటమువల్ల, అంతకు దిగువనవున్న ఇంకొక చెరువు. ఆ తరువాత మాచెర్ల చెరువుకు గండ్లుపడటమువల్ల జరిగింది.

రాష్ట్రంలో వరదలు వచ్చినప్పుడు ఆ పరిస్థితిని ఎదుర్కొనడానికి కలెక్టర్లు చాలా బాగా పనిచేశారు. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను. ప్రజలుకూడా వారి కృషిని మెచ్చుకున్నారు.

ఈ వరదలవల్ల దాదాపు రు 50 కోట్ల లాకా నష్టం వాటిల్లినదని నా సహచరులు అంచనా వేశారు. అది అతిశయోక్తి ఏమీ కాదు. కేంద్ర మంత్రులు, రాష్ట్రమంత్రులు కూడా వరద బాధిత ప్రాంతాలలో పర్యటనలు జరిపారు. వారు యీ నష్టాన్ని వాస్తవ దృష్టితో అంచనా వేయుగలరని అశిస్తున్నాను.

ముఖ్యంగా వరివంటను, పశుసంపదకు, లోడ్లకు, వంట చెరువులకు కలిగిన నష్టాన్ని ముఖ్యంగా వాస్తవదృష్టితో అంచనా వేయవలసి వుంటుంది.

జిల్లాలనుంచి యింకా సమగ్రమైన నివేదికలు అందలేదు. వరదలు వచ్చిపోయి మూడు వారాలుగడిచినా యీ నివేదికలు రాకపోవడము దురదృష్టకరము.

నేను ప్రధానమంత్రిని, యితరులను కలుసుకోబోతున్నాను. ఈ సందర్భంలో వారిని, యీ పరిస్థితిని తట్టుకోడానికి పెద్దఎత్తున సహాయము చేయవలసినదిగా అర్థించదలుచుకున్నాను.

ఇప్పుడు గండ్లుపడిన తటాకములను, రోడ్లను వెంటనే బాగుచేయించవలసి వున్నది. అవసరమైతే యిందుకోసం ఎక్కువమంది ఇంజనీర్లను నేనుకోవచ్చు.

ఇప్పుడున్న పంటలను రక్షించడం చాలా ముఖ్యమైనది, అందుకోసం రాష్ట్రంలోనేమి, కేంద్రంద్వారానేమి తగినంత సహాయాన్ని, అర్థసంపత్తిని సాధించగలన్న ధైర్యము నాకున్నది.

రెండవ పంటకు ముందుగా నీళ్లు వదలవచ్చునేమో యీ సమావేశం ఆలోచించాలి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తయ్యే వాటికి గుంటూరుజిల్లాలో మురుగునీటిపారుదల సౌకర్యాలు సమగ్రంగా సంపాదించుబడక పోయినట్లయితే తెనాలి, బాపట్ల తాలూకాలలో ఎక్కువ ప్రాంతాలు జలమయమయిపోయే సావకాశం వుంది.

కలెక్టరు ప్రజల మనస్సు ఎట్లా పని చేస్తుందో తెలుసుకోవాలి. ఎవరు తమ జిల్లాలలో ప్రతి ఒక్కభాగంలోను ఏమి జరుగుతున్నదో తెలుసుకోగల స్థితిలో వారుండాలి.

(రేపటి పేజీ చూడుడు)

ప్రతిపక్షాల వాకౌట్

మద్రాసు శాసనసభలో నిరసన

మద్రాసు, అక్టోబర్ 19: గత శనివారంనాడు కోయంబత్తూరులో ఒక మాజీ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును కాల్చి చంపిన ఉదంతం గురించి చర్చించాలని కోరుతూ వచ్చిన వాయిదా తీర్మానాల పరంపరవల్ల ప్రభుత్వపైఖరికి అసంతృప్తి తెలుపుతూ ప్రతిపక్షాలన్నీ నేడు శాసనసభ సమావేశంనుంచి నిష్క్రమించాయి.

ఈ అంశం సాధారణ పరిపాలనకు సంబంధించినదంటూ తీర్మానాలను అంతకుముందు సభాపతి నిరాకరించారు. డి. ఎం. కె. ఉపనాయకుడు శ్రీ ఎం. కరుణానిధి చర్యకు నిరాకరించిన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వం మానవతాదృక్పథం ప్రదర్శించలేదని, న్యాయ విచారణకు కూడా ఉత్తరు చేయలేదని నిరాదించారు.

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఇలా సమాధానిచ్చారు.

"విషయం దర్యాప్తు చేయమని కోయంబత్తూరు జాయింట్ కలెక్టరును కోరాం. వారి నివేదికరాగానే ఏ చర్య తీసుకోవాలో నిర్ణయిస్తాం. ప్రభుత్వానికి అందిన సమాచారం బట్టి ఆ మాజీ అధికారిని కాల్చివేయడంలో సబ్ ఇన్‌స్పెక్టరుకు ఆత్మరక్షణ ఉద్దేశ్యంతప్ప వేరేలేదని తెలిసింది. ఆ అధికారి గాయపడ్డారు. ఈ సంఘటన పోలీసుస్టేషను ఆవరణలోనే జరిగింది. తుపాకులు వగైరాలను లాక్కోవాలనే ఉద్దేశ్యంతో ఆగంతు కులు తోసుకువచ్చినట్లు కనిపించింది. ప్రమాదాన్ని నివారించడానికి పోలీసు అధికారి చర్య తీసుకోకతప్పలేదు. అయితే ఈ సమాచారమే సరియైనదని ప్రభుత్వం భావిస్తున్నట్లు నేను వాదించడంలేదు. రెచ్చగొట్టబడకుండానే కాల్చివేసినట్లే ప్రతిపక్షాలు చెప్తున్నారనే మాత్రం నేను అంగీకరించను.

వరదబాధితుల కన్నీటిగాథలు

భర్త, పిలలను కోల్పోయిన స్త్రీ, జీవనోపాధి పోగొట్టుకున్న రైతుగూర్చి సంజీవయ్య వెల్లడి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 19: వరదబాధితుల హృదయ విదారకమైన గాథలను నిన్న రాత్రి కేంద్ర కార్మిక, ఉద్యోగ శాఖల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పత్రికా ప్రతినిధులకు వివరించారు.

ఆయన కృష్ణా, గోదావరి, కృష్ణా, గుంటూరు, మహబూబ్ నగర్ జిల్లాల్లో వరదబాధిత ప్రాంతాలను సందర్శించి నిన్న సాయంత్రం ఇక్కడకు చేరుకున్నారు. ఆయన రు. 42 లక్షల వంతెన కొట్టుకొని పోయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్థలాన్ని కూడా సందర్శించారు.

మామెర్లలో ఒక ముస్లిం స్త్రీ తమ పడ్డకు ఏడుస్తూ వచ్చిందని, చంద్రవంక వరదల్లో భర్తపిల్లలు మునుగుతూ కొట్టుకుపోగా ఆ దుఃఖ భారాన్నంతా మోయలేనిదై ఒక్కర్తినే మిగిలిపోయానని ఆమె శోకించిందని ఆమెను ఎలా ఓదార్చాలో తమకు తెలియలేదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

మహబూబ్ నగర్ జిల్లాలో శంకర సముద్రం చెరువు గండి పడిన ఫలితంగా అక్కడ ఉన్న సారవంతమైన, ఖరీదైన భూమినంతా పూర్తిగా పాడైపోయింది. అక్కడ ఒక రైతుకుతొమ్మిది ఎకరాల భూమి ఉన్నది. అతనికున్న సంపదఅది ఒక్కటే. పైరు కాస్తా వరదల్లో పూర్తిగా కొట్టుకుని పోయి ఎడారిగా తయారైంది. ఇప్పుడక్కడ రాళ్ళు, రప్పలు తప్ప మరేమీ లేవు. ఈ భూమిని సేద్యానికి అనువుగా తయారు చేయటానికి కొన్నిసంవత్సరాలు పడుతుంది. ఈ రైతు స్థితి ఎంతో జాలి కొల్పుతున్నది. అతడికి కుయుబాన్ని పోషించటానికి వేరే జీవనాధారమేమీ లేదు. దానికి తోడు అతడికి పది మంది పిల్లలు అంతా ఆడ పిల్లలు— ఈ గడ్డు రోజుల్లో ఆడపు సంపాన్ని ఎలా నెట్టుకు వస్తాడో దేవుడికే తెలియాలి.

పర్యటన సమయంలో తమకు ఇటువంటి హృదయవిదారకమైన గాథలను అనేకం విని వింధారని శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

విపరీతమైన నష్టం

ఆంధ్ర ప్రదేశ్‌కు వరదలు కలిగించిన విపరీతమైన నష్టాన్ని గూర్చి ప్రధాని శ్రీ శాస్త్రికి రాయడం చేస్తామని, ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం పక్షమునుండి తగిన సహాయం లభిస్తుందని నమ్ముకున్నామని ఆయన తెల్పారు. కృష్ణా, గోదావరి డెల్టాకు శాశ్వత వరద నివారణ చర్యలను సూచించటానికి డాక్టర్ కె.ఎల్. రావు ఒక టాస్కుఫోర్సు సంఘాన్ని నియమించి నట్లుకు అయన సంతోషాన్ని వెలిబుచ్చారు.

తమ్మిలేరు ఎత్తిపోతల ప్రాజెక్టులకు కొన్ని సంవత్సరాల క్రితం శంకుస్థాపన జరిగిందనీ రు. 13 లక్షల దాకా ఖర్చు పెట్టి ప్రాజెక్టు పై పని సాగించారు కాని ఇంత వరకు వాటిని పూర్తి చేయలేదని పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, ఇతరులు తమకు విజ్ఞప్తి చేశారని ఆయన తెల్పారు. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో శాశ్వత వరద నివారణ చర్యలు తీసుకొనటానికి ఈ పథకాలు, బుడమేరు రిజర్వాయరు పథకం అవసరమని శ్రీ సంజీవయ్య అన్నారు..

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద దాదాపు సర్వా ప్రాంతాలు మునిగిపోయాయని ఆయన చెప్పారు.

మహబూబ్ నగర్ జిల్లాలో వరదలవల్ల ప్రజలకు సంభవించిందని, వరదలకు ఆంధ్రలో అనేక వంతెనలు కొట్టుకు పోయాయని ఆయన తెల్పారు.



చిన్నతరహా ఆయుధాలకు కావలసిన మందుగుండుసామగ్రిని తయారుచేసేందుకు మహారాష్ట్రలోని వరంగామ్‌వద్ద నిర్మించిన కర్మాగారానికి రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈ 15 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. ఐదు సంవత్సరాల రక్షణ పథకంలో చేర్చబడిన ఆయుధకర్మాగారాలలో ఇది మొదటిది. అమెరికా సహాయంతో నిర్మించుకున్న ఈ కర్మాగారం ఇషాపూర్‌లో రూపొందించుకున్న పెమీ-ఆటోమేటిక్ రైఫిల్‌కు, తదితర చిన్నతరహా ఆయుధాలకు కావలసిన మందుగుండుసామగ్రిని తయారు చేస్తుంది. కర్మాగారం ప్రారంభోత్సవ సందర్భంలో తీసిన ఈ చిత్రంలో రక్షణసామగ్రుల ఉత్పత్తిమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్‌ను, అమెరికా రాయబారి కార్యాలయం ఉపప్రధానాధికారి శ్రీ జోసెఫ్ ఎన్. గ్రీన్‌ను కూడా చూడవచ్చు.

సోవియట్ రష్యా నూతన నాయకుల శుభారంభం: జాన్సన్ ప్రశంస

కృశ్చేవ్‌ను అధికారంలోంచి బలవంతంగా దింపివుంటారని అమెరికా అధ్యక్షుని భావం

వాషింగ్టన్, అక్టోబరు 19:

శాంతికోసం అన్వేషణను కొనసాగించడమే తమ ధ్యేయమని అమెరికాకు హామీ ఇచ్చి సోవియట్ రష్యా నూతన నాయకులు మంచివనిచేశారని, ఇది వారి శుభారంభానికి చిహ్నం అని అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ నిన్న టెలివిజన్‌లో మాట్లాడుతూ విశదం చేశారు.

ఈ ప్రసంగంలో శ్రీ జాన్సన్, రష్యాలో శ్రీ కృశ్చేవ్ పతనాన్ని గూర్చి, చైనా జరిపిన అణుబాంబు పరీక్షనుగూర్చి చర్చించారు. అణ్వస్త్రపరీక్షల విషయమై బ్రిటన్, అమెరికా, రష్యాలు కుదుర్చుకున్న పాక్షిక నిషేధపు టొప్పందంలో చేరవలసిందిగా ఆయన ఈసందర్భంలో చైనాకు విజ్ఞప్తి చేశారు.

రష్యాలో జరిగిన సంఘటనలను గూర్చి ప్రసా విస్తూ గత గురువారంనాడు శ్రీనికితా క్రుశ్చేవ్‌కు ఏమి జరిగిందో మనకు తెలియదు. కాని మనకు తెలిసింది ఇది. శ్రీ క్రుశ్చేవ్ ఈనంటతాను అధికారంలోంచి తొలగలేదు, ఆయన పాత స్నేహితులు, సహచరులు. ఆయన్ను అధికారంలోంచి బలవంతంగా క్రిందికి దింపివేశారు" అన్నారు.

శ్రీ క్రుశ్చేవ్‌ను గురించి మాట్లాడుతూ ఆయన కొన్ని కొన్ని సందర్భాలలో "సాహసచర్యలకు" పూనుకున్నా, మొత్తమీద విచక్షణతో వివేకంతో వ్యవహరించి వున్నట్లు ఆయన చేసిన పనులు మెచ్చుకోతగిన వైనట్లు శ్రీ జాన్సన్ విశదం చేశారు.

"శ్రీ క్రుశ్చేవ్ తప్పులుచేశారు. అ తప్పులను గ్రహించారు. వాస్తవ పరిస్థితులు ఆయనకు తెలియకపోలేదు." అన్నారు. ఈ మాటలు క్యూబాసమస్య సందర్భంగా ఆయన అన్నారు.

బ్రిటన్‌లో కార్మిక పక్ష ప్రభుత్వం

బ్రిటన్‌లో కార్మిక పక్ష ప్రభుత్వంలో అమెరికాకు విశ్వాసం వున్నదని, శ్రీ హెరాల్డ్ విల్సన్ ప్రధానిగా ఏర్పడిన ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపట్ల, ధర్మంపట్ల అచంచలమైన విశ్వాసం కల్గినట్టిదని శ్రీ జాన్సన్ వివరించారు.

బ్రిటిష్ ప్రజలకు కూడా లేబర్ పార్టీ ప్రభుత్వంలో గట్టి విశ్వాసం వున్నదని శ్రీ జాన్సన్ అన్నారు.

చైనాచే అణుబాంబు పరీక్ష

చైనా సాగించిన్న అణుబాంబు పరీక్షను గూర్చి శ్రీ జాన్సన్ ఇట్లా చెప్పారు: "అమెరికా గూఢచారులు చెబుతున్నదాన్ని బట్టి ఈ అణ్వస్త్రపరీక్షను చైనా సింకియాంగ్ రాష్ట్రంలో టక్లామకాన్ ఎడారిలో వున్న 'లోపనోర్' పరన్పు సమీపంలో కొనసాగించింది. ఈ పరీక్ష గత శుక్రవారంనాడు జరుపబడింది. ఇప్పటి ఈ పరీక్ష జరపడానికి కొన్ని నెలల్లోగా చైనా ఏర్పాట్లు చేసుకుంటూ వచ్చింది. ఆ సంగతి అంతా అమెరికా వేగులకు తెలిసిన విషయమే. అయితే అక్కడ ఈ మధ్య ఇందుకు సంబంధించిన ఏర్పాట్లలో చైనా వేగిరతనాన్ని చూపిస్తూ రావడంతో, ఆ పరీక్ష త్వరలో జరగనున్నట్లు గూడా అమెరికాకు తెలియవచ్చింది.

"చైనాలో ప్రజలు గర్భదరిద్రంతో కొట్టుకుపోతున్నారు. చైనా ఆర్థిక అభివృద్ధి ప్రణాళికలు దెబ్బతిని స్రాయినాయి. ఈ పరిస్థితిలో చైనా ఈ అణుబాంబును పరీక్ష చేయడం శోచనీయం అని చెప్పకతప్పదు.

"చైనా జరిపిన ఈ పరీక్షను అమెరికా ఎవరూ తేలిక చేయడం తగదు. ఆ బాంబు పరీక్ష జరిగింది. అది తేలిక విషయం కాదు. తీవ్రమైన విషయం. దాన్ని మనం ఖాతరు చేయకపోవడం తప్పు.

"లోప్ నార్ పరీక్షవల్ల ఒక్క విషయం తేలిపోయింది. అణ్వస్త్ర వ్యాప్తికి అడ్డులేదని తేరంది.

"ఈ వ్యాప్తిని అరికట్టడానికి అమెరికా పని చెయ్యాలి. లేవకుండా అందుకోసం అమెరికా పనిచేస్తుంది.

రష్యాలో మార్పులు: జాన్సన్ వ్యాఖ్యానం

రష్యాలో మార్పులవల్ల అమెరికా వేర్పుకోతగు గుణపాఠాలు కూడా వున్నాయంటూ శ్రీ జాన్సన్ ఇట్లా అన్నారు: "అణ్వస్త్రయుగంలో ఉన్మాద రహితంగా ప్రవర్తించడం అవసరమన్న విషయాన్ని శ్రీ క్రుశ్చేవ్ ప్రభుత్వం జరిపిన రెండేళ్ళలోను గుర్తించింది. అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధపుటొప్పందం కుదిరేందుకు దోహదం చేయడం, ప్రపంచంలో ఉద్రేకాలు లగ్గేందుకు తగు విధానాలను అనుసరించడం — వీటివలన క్రుశ్చేవ్ ప్రభుత్వం వివేకంతో, విజ్ఞతతోవ్యవహరించినట్లు తేటవచ్చింది.

"ఇప్పుడు ఈ పనులు చేసేందుకు శ్రీ క్రుశ్చేవ్ అధికారంలోంచి తొలగింపబడినట్లు మేము భావించడంలేదు.

"తనను అధికారంలోంచి తప్పిస్తున్నట్లు శ్రీ క్రుశ్చేవ్‌కు ముందుగా తెలియదని, చేయి దాటిపోయినతర్వాత తెలిసిందని మన చార వార్తలు చెబుతున్నాయి.

"రష్యాలో జరిగిన ఈ మార్పులవలన అమెరికన్‌లు వేర్పుకోదగు గుణపాఠాలు నాల్గు ఉన్నాయి: 1. క్రెమ్లిన్‌లో అధికారంలోకి వచ్చిన కొత్త నాయకులు కమ్యూనిజంనిర్మాణం పట్ల పరాయణమైన బుద్ధికలవాళ్ళు. అందువల్ల స్వతంత్ర ప్రపంచం అప్రమత్తమై వుండటం అవసరం.

2. కమ్యూనిస్టు ప్రపంచంలో అలజడి ప్రారంభంకావడానికి అవకాశంవుంది.

3. తూర్పుఐరోపా రాజ్యాలలో అధిక స్వాతంత్ర్యాన్ని వాంఛిస్తున్నశక్తులు ఏమవుతున్నాయో, ఆ శక్తులను క్రెమ్లిన్‌లో జరిగిన ఈ మార్పులు ఆవేవు.

4. శాంతికోసం నిర్విరామకృషి చేయడమే అమెరికా విధానం అని మనం రుజా చేసుకుంటూ వుండవలసివుంది."

ఆసియాకు హామీ

ఈ టెలివిజన్ ప్రసంగంలో శ్రీ జాన్సన్ ఆసియాకు ఒక హామీ ఇచ్చారు. ఆసియాలో ఆయారాజ్యాల సంరక్షణకు అమెరికా ఇచ్చివున్న వాగ్దానాలు పాలింపబడగలవన్నారు. అణ్వస్త్రప్రమాదంనుంచి బెదిరింపులనుంచి రక్షణకోరే రాజ్యాలకు అమెరికా తన శక్తినంతా వినియోగించి తోడ్పడుతుందన్నారు.

కృశ్చేవ్ తొలగింపుపట్ల కమ్యూనిస్టు లోకంలో అలజడి

పరిస్థితిని సర్దుబాటు చేసుకునేందుకు రష్యా నూతన నాయకుల ఆలోచనలు

మాస్కో, అక్టోబర్ 19: కృశ్చేవ్ పదవీచ్యుతి అంతరం అనుసరించదగు విధానాలనుగూర్చి ఆలోచించడానికి సోవియట్ రాజ్యమండలం తాలూకు రాజ్యాలు సమావేశం కావచ్చునని, ఈ మండలములో సయోధ్యకోసం కొత్త పథకాలు వేసుకోవచ్చునని భావించబడుతున్నది.

క్రెమ్లిన్‌లో జరిగిన మార్పులపట్ల ఎట్లా లేదన్నా మూడు కమ్యూనిస్టురాజ్యాలు ఆశ్చర్యచకితం అయినాయని, అందోళన చెందినాయని తెలుస్తున్నది. కమ్యూనిస్టు ప్రపంచంలో కల్గిన ఇటువంటి అలజడిని సర్దుబాటు చేయడానికిగాను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధినేత శ్రీ బ్రెజ్నేవ్ కమ్యూనిస్టు నాయకుల సమావేశాన్ని ఏర్పాటుచేయవచ్చునని, ఈ సమావేశానికి పశ్చిమ ఐరోపా కమ్యూనిస్టు నాయకులను, ఫ్రెంచి, ఇటాలియన్ కమ్యూనిస్టు నాయకులతోనూ, అస్ట్రోయింద వచ్చునని తెలుస్తున్నది.

ఈ సమావేశం నవంబరు మొదటి పక్షంలోనో, లేకపోతే ద్వితీయపక్షంలోనో జరగవచ్చుననుకుంటున్నారు.

శ్రీ క్రుశ్చేవ్ పదవీచ్యుతి తమకు చాలా ఇష్టం కల్గించినట్టు ఇటలీ కమ్యూనిస్టు నాయకుడు విశదంచేశారు. శ్రీ క్రుశ్చేవ్‌ను శ్రీయుతులా గోమల్కా, కాదార్‌లు ప్రశంసించారు. కమ్యూనిస్టులమధ్య తగాదాలన్నీ సౌమ్యంగా పరిష్కారం కావడం అవసరమని శ్రీ కాదార్ ఒక ప్రకటనగూడా చేశారు.

రష్యా మాజీప్రధానిని తూర్పుజర్మనీ నాయకుడు శ్రీ ఉల్‌బ్రిట్స్ ప్రశంసించారు. ఆయన్ను తొలగించడం చాలా కష్టం కల్గించిందన్నారు.

అయితే చైనామాత్రం శ్రీ క్రుశ్చేవ్ చుతిని మెచ్చుకున్నది. ఉమేనియాకూడా అదేవిధంగా వున్నదంటున్నారు.

ఇప్పుడు శ్రీ క్రుశ్చేవ్‌ను ఎందుకు తొలగించింది తూర్పుఐరోపారాజ్యాలకు నచ్చనివ్వడం చాలా కష్టంఅయినవని కాగలదని భావించబడుతున్నది.

అందుకుముందు కమ్యూనిస్టురాజ్యాలలో కల్గిన అలజడిని సర్దుబాటు చేసుకొని, ఆ తర్వాత చేరవ్యా నాయకులు పాశ్చాత్య రాజ్యాలతో సంబంధాలను గూర్చి ఎత్తుకుంటారని కూడా ఇక్కడి పరిశీలకులు అనుకుంటున్నారు. అంతేగాక అమెరికాలో ఎన్నికలు పూర్తిఅయ్యేదాకా రష్యా కొత్త నాయకులు ఈ వ్యవహారంలో ఏమీ చేయక పోవచ్చునని కూడా భావిస్తున్నారు.

ఈలోగా శాంతియుత సహజీవనసిద్ధాంతాన్ని సమర్థిస్తూ రష్యా తన నైఖరిని సోవియట్—క్యూబా సమిష్టి ప్రకటనలో విడాలం చేసింది. తన విదేశాంగ విధానంలో మార్పురాదని రష్యా జరిగిన 48 గంటల్లోను రెండుసార్లు పునరుద్ఘాటించింది. మొదటి ప్రకటన ప్రావ్దాలో జరిగింది.

కొరత రాష్ట్రాలలో ఆహారం రేషనింగ్

కామరాజ్ అనుకూల్యం: మద్రాస్ విధానంపై పరోక్షంగా విమర్శ

మద్రాసు, అక్టోబరు 19: అహారధాన్యపు వ్యాపారంపై ఎక్కువ కంట్రోలుకు, కొరత రాష్ట్రాలలో రేషనింగును ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అనుకూల్యాన్ని చూపించినట్లు తెలియవస్తున్నది. ఇందు నిమిత్తం సత్వరం తగు చర్యలు తీసుకోవాలనిగూడా ఆయన బావిస్తున్నట్లు తెలియవస్తున్నది.

రేషనింగును ప్రవేశపెట్టడం విషయంలో ఇక ఎటువంటి ఆలస్యము జరగరాదని, సిద్ధాంతాలుగాని, ఇంకా ఇతరమైన ఆలోచనలుగాని, ఇందుకు అడ్డురారాదని కాంగ్రెస్ అధ్యక్షులు భావిస్తున్నారు.

అయితే మద్రాసు ప్రభుత్వం పైఖరి ఇందుకు అనుకూలంగాలేదు. అహారధాన్యాలను సరఫరాచేసే సంస్థలకు దుకాణాలకు నష్టకు సమ్మయచేసే బాధ్యతను ప్రత్యక్షంగా తాము వహించలేమని మద్రాసు ప్రభుత్వంవారు అంటున్నారు. రేషనింగును ప్రతిఘటిస్తున్నారు.

ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధ్యక్షుని ఈ పైఖరి మద్రాసు ప్రభుత్వానికి ఒక పెద్దకష్టం అనిపిస్తుందని, వారు తమ విధానాన్ని మార్చుకోవడం అవసరమని నలభై ఇమ్మన్నట్లు, భంగ్యంతరంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తున్నట్లు భావించబడుతున్నది.

ఇది ఇట్లా వుండగా మద్రాసు రాష్ట్రంలో ఆహారపరిస్థితి విషమరూపం ధరిస్తున్నది. మద్రాసునగరంలో బియ్యాన్ని అమ్ముతున్న సహకారదుకాణాలు చాలా రద్దీలకు లోనవుతున్నాయి. జనంలో అలజడిఅధికం అవుతున్నది. అడపాదడపా దుకాణదారులకు, ప్రజలకు సంఘర్షణలుగూడా జరగడంకద్దు. ఇటువంటి ఒకటి రెండు సంఘర్షణలు జరిగిన అనంతరం దుకాణదారులే పోలీసు రక్షణను కోరరని తెలుస్తున్నది.

బియ్యపు దుకాణాలను జనం లూటీ చేస్తున్నవి సందర్భాలు తటస్థంఅవుతున్నట్లు జిల్లాలనుంచి వార్తలు వస్తున్నాయి.

ప్రభుత్వం ఇటువంటి సంఘటనలపట్ల తీవ్రదృష్టి వహిస్తున్నది.

ఈ సంఘటనలను శాంతిభద్రతల సమస్య క్రింద జమకడుతున్నది. (ద. పి. ఏ.)

నవంబరులో బోనసు బిల్లు

పార్లమెంటులో ప్రతిపాదన: సంజీవయ్య సంకల్పం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 19: పారిశ్రామిక కార్మికులకు బోనసు చెల్లింపు గురించి బోనస్ సంఘం సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాలు చట్టరీత్యా అమలు జరిపించే నిమిత్తం ఒకబిల్లును పార్లమెంటు నవంబరు సమావేశంలో ప్రతిపాదించ దలచినట్లు కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య గత రాత్రి విలేఖరులకు తెలియజేశారు.

లేక్‌వ్యూ అతిథి భవనంలో జరిగిన ఈ గోష్ఠిలో ఇంకా ఇలా చెప్పారు.

"బోనసు ఎంత చెల్లించాలో లెక్కవేసేందుకు ఒకపద్ధతి రూపొందిస్తాము. ఆ సందర్భంలో బోనసుసంఘం సూత్రాన్ని, వెనుకటి కార్మిక అప్పీళ్ళ ట్రిబ్యునల్ సూత్రాన్ని కూడా దృష్టిలో పుంచుకుని ఏది ఎక్కువ ముట్టజెప్పగలదో దానిని భాయంచేస్తాం. బిల్లుకు తుదిరూపం ఇచ్చేందుకు స్థాయీ కార్మిక సంఘం వచ్చేనెలలో సమావేశమవుతుంది."

"ప్రభుత్వ నిర్ణయాలవల్ల 45 లక్షల మంది కార్మికులకు—ఇంతవరకు బోనసు అందేటట్లు ఎరుగనివారికి—కనీసం రు. 40 ముట్టుతుంది. అనగా లెక్కవేయవలసిందిజీతంలో నాలుగుశాతం. దాదాపు రు. 18కోట్లు. ఏటా వివిధ సంస్థలకు ఖర్చవుతుంది."

"పారిశ్రామిక శాంతి తీర్మానానికి సంబంధించినస్థాయిలో సంఘంకూడా వచ్చేనెల ప్రారంభంలోనే సమావేశమవుతుంది. అప్పుడు జీతాలలో కొంతభాగం సరుకుల రూపంలో చెల్లించాలన్న బెంగుళూరు నిర్ణయాలను పరిశీలిస్తారు. 300 మించి పనివారువున్న పారిశ్రామిక సంస్థలు విడిగా దుకాణాలు స్థాపించాలన్న సూచనకూడా పరిశీలించగలరు.

కాశ్మీర్‌పై భారత్ చలనచిత్ర ప్రదర్శనం ఆపాలని పాక్ అభ్యర్థన: లెబనాన్ తిరస్కృతి

బీరూట్, అక్టో 19: ఇప్పుడు జరుగుతున్న నాల్గవ లెబనాన్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో కాశ్మీర్‌పై భారతదేశం తయారుచేసిన చలనచిత్రం ప్రదర్శించబడకుండా చూడవలసిందని పాకిస్థాన్ చేసిన అభ్యర్థనను లెబనాన్ ప్రభుత్వం తిరస్కరించింది. "కాశ్మీర్—కి—కిలి" అనే ఈ చిత్రాన్ని లెబనాన్ విదేశాంగశాఖవారుచూసి ప్రదర్శనకు అనుమతించారు.

పోరువిరమణ వ్యవధి పొడిగింపు

కోహిమా, అక్టోబరు 18: నాగాలాండ్‌లో పోరు విరమణ ఒప్పందం వ్యవధి ఈ సంవత్సరాంతంవరకూ పొడిగించబడినట్లు వేరు ఇక్కడ

మద్రాసు వార్తలు

హనుమంతప్ప సేవ: శాసనసభ జోహార్లు

మదరాసు, అక్టోబరు 18: మదరాసు శాసనసభ కార్యదర్శి శ్రీ టి. హనుమంతప్ప సేవలను ప్రశంసిస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానాన్ని శాసనసభ నిన్నటి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించింది. శ్రీ హనుమంతప్ప, మైసూర్ శాసనసభ అనంతరం కార్యదర్శి పదవిని త్యంతస్వీకరించనున్నారు. శ్రీ హనుమంతప్ప 1946 నుంచి 64 వరకు శాసనసభ కార్యదర్శిగా పనిచేశారు.

తీర్మానాన్ని ప్రతిపాదించిన సభానాయకుడు శ్రీ భక్తవత్సలం, అదితర పార్టీల నాయకులు, న్యాయశాస్త్రజ్ఞులు, శాసనసభా సంప్రదాయాలలోను శ్రీ హనుమంతప్పకుగల అనుభవమును ప్రశంసిస్తూ, ఈ 18 సంవత్సరాలుగా సమర్థవంతమైన సలహాలనిస్తూ, అయనచేసిన సేవలను కొనియాడారు.

మదరాసు శాసనసభ సభాపతి, ఉపసభాపతి శాసనసభలు నిన్న సాయంత్రం, రాజాజీ హాలువద్ద ఏర్పాటైన విందులో శ్రీ హనుమంతప్పకు వీడ్కోలునిచ్చారు.

నగరంలో విద్యుద్దీపాలు

మదరాసు, అక్టోబరు 18, మదరాసు నగరవీధుల్లో విద్యుద్దీపాలను త్వరలో పునర్వ్యవస్థీకరిస్తున్నారు. ఇప్పుడున్న 5 కె. వి. మూర్యాన్ని 11 కె. వి. గా మార్చటానికి కాల్పొరేషన్ ఒక పథకాన్ని తయారు చేసింది.

చెన్నపురి ఆంధ్రమహాసభ నూతన కార్యనిర్వాహకులు

మద్రాస్, అక్టోబరు 17: గురువారము జరిగిన సర్వసభ్యసమావేశములో 1964-65 సంవత్సరానికి ఈ క్రిందివారిని చెన్నపురి ఆంధ్రమహాసభ కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ జె. వి. సోమయాజులు; ఉపాధ్యక్షులు: డాక్టర్ యం. ఎస్. గిరి, శ్రీ వి. వెంకటసుబ్బయ్య, శ్రీ పి. నూర్యనారాయణ, శ్రీ వై. రామకృష్ణప్రసాద్, గౌరవ కార్యదర్శులు: శ్రీ ఆర్. సుబ్బారావు, శ్రీ టి. జి. రామానుజులునాయుడు, గౌరవ కోశాధికారి: శ్రీ ఎస్. మల్లయ్యచెట్టి, కలితకళలు: శ్రీ కె. వి. రామచంద్రన్, శ్రీ బరీ: శ్రీ వి. వెంకటరాయశాస్త్రి, బిలియర్డ్స్: శ్రీ ఆర్. వేణుగోపాల్, ఇండోర్ గేమ్స్: శ్రీ ఎ. వి. కృష్ణన్, అవుట్‌డోర్ గేమ్స్: శ్రీ యం. కేశవరావు, కాంటీన్: శ్రీ పి. హరిహరానందరావు, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు వి. వి. శ్రీనివాసులు, బి. యస్. శర్మ, టి. నీలకంఠన్, యస్. రాజమన్నారుచెట్టి, వై. వెంకన్న చౌదరి, వి. వేణుగోపాల్, వి. ఎం. శేషుమానార్‌చెట్టి, డాక్టరు కె. వి. స్వామి, శ్రీ ఆర్. నారాయణ స్వామి, శ్రీ యం. పెరుమాల్‌చెట్టి.

ఇ. యం. ఇ. పునర్మిలన ఉత్సవాల ముగింపు

హైదరాబాద్, అక్టో 18: వారమురోజుల నుండి ఇ. యం. ఇ. కేంద్రములో జరుగుతున్న ఎలెక్ట్రికల్ మెకానికల్ ఇంజినీర్ల పునర్మిలనోత్సవాలు నిన్నసాయంత్రము ముగిశాయి. ఈ సందర్భమున కవాతి మైదానములో "పాగల్ జింఖానా" వినోద కార్యక్రమం, ముక్కోణపరుగు లాంటి పోటీలు జరిగాయి. 1 వందమందిఉద్యోగులు, 500 మంది ఇ. యం. ఇ. దళము ఉద్యోగులు, వారి భార్యలు పుత్రాల అనంతరము జరిగిన విందులో పాల్గొన్నారు.

సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరేట్, హైదరాబాద్.

ఈ క్రింది వరకులను విక్రయించుటకు 26-10-64 మ॥ 3 నుండి సా॥ 5 గంటలవరకు కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, సోమాజిగూడ, హైదరాబాద్‌వారి ఆఫీసునందు బహిరంగ వేలము జరుపబడును. పై ఆఫీసు అమ్మబూపు సరకులను 24-10-64 తేదీన మ॥ 3 గంటల నుండి సా॥ 5 గంటల వరకు తనిఖీకి లభించును. వేలము షరతులు, అమ్మబడు సామగ్రి జాబితా వివరములు పై ఆఫీసు నుండి తేది 23-10-64 నుండి ఆఫీసు పని దినములలో పొందవచ్చును.

సామగ్రి వివరములు

1. లవంగములు 14 బస్తాలు (1513 కిలోలు నికరం)
2. ఇండంతరన్ రంగులు, జర్మన్‌తయారు 27 టిన్నులు— ఒక్కొక్కటి 1 పౌను నికరం.
3. మిక్కిలి పదునుగల ఉక్కు ఆకురాళ్లు, జపాను తయారు—3¾"—600 నెంబర్లు
4. మిక్కిలి పదునుగల పిట్‌సా ఉక్కుఆకురాళ్లు-జపాన్‌తయారు-3¾"-240 నెంబర్లు.

DA-29(179)/64

తామరకు లిచెన్‌సా

మృదువిద్దమైన అర్కెన్ నివారిణి
ప్రతిబోటా డాక్టరు సిఫారసు చేస్తారు.
ఈ క్రిందివాటికి నిరపాయకరమైన అమోఘము అగు శీఘ్రనివారిణి
■ పుళ్లు
■ కాళ్లవేళ్ల మధ్యపాసిన పుళ్లు
■ మడమవగుళ్లు
■ బాకలి గజ్జి
■ మొటిమలు ఇంక ఇతర చర్మరోగములు

అసలు ఆర్కెన్ మాత్రాన్ని అనుసరించి ఇండియాలో సీసాకి తయారు చేయబడుతుంది

ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.1
పెద్ద కిమ్మనుల అందరివద్ద లభిస్తగలదు

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావాచా రోడ్, బొంబాయి-1.

స్టైయిట్స్/మద్రాస్

t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

పై నౌక ప్రయాణీకులలో సింగపూరు, పోర్టు స్విటన్‌హాం మరియు పినాంగుల నుండి నాగపట్నము నకు 23-10-64 ఉ॥ 7 గంటలకు, మద్రాసునకు 24-10-64 ఉ॥ 7 గంటలకు వచ్చి చేరును. నౌక రేవు చేరగానే ప్రయాణీకులు దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు వార్తు స్టేలో దింపబడుదురు. పై నౌకతిరిగా మద్రాసునుండి 29-10-64 తేదీనను నాగపట్నంనుండి 30-10-64 తేదీనను బయలుదేరును. ఏజంట్లు:

కే. పి. పి. షేక్ మహమ్మద్ కౌశర్ & కో,
41, లింగి చెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 ఆంధ్ర: "SHIPINDIA"

ప్రముఖ వైజ్ఞానిక విద్వాంసుడు శ్రీ చిట్టిబాబుకు, పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ శంకరాచార్యస్వామి, ఆ 12 వ మెమోరియల్ హాలువద్ద, 'వైజ్ఞానిక సార్వభౌమ' బిరుదప్రదానంచేసిన సందర్భంలో భారత ఆర్థికసంఘం అధ్యక్షుడు డా. వి. వి. రాజమన్నార్, పండితశాలువను కప్పుతున్న దృశ్యం. చిట్టిబాబు అభినందన సంఘం, ఈ సన్మానాన్ని ఏర్పాటుచేసింది.

క్రీడారంగం

టోక్యో ఒలింపిక్స్:

హాకీ సెమీఫైనల్‌లో భారత్ ప్రవేశం

హాలెండ్ పై 2-1 తో గెలుపు: 21 న ఆస్ట్రేలియాతో పోటీ

టోక్యో, అక్టోబర్ 19:

ఒలింపిక్ హాకీ టూర్నమెంటు నేడు భారతదేశం, హాలెండ్‌ను 2-1 గోలులతో ఓడించి సెమీఫైనల్‌లో ప్రవేశించింది.

విరామసమయానికి భారత్, 1-0 గోలుతో పైచేయిగా ఉంది.

'బి' వర్గంలో ఆడుతున్న దేశాల్లో భారతదేశంతో పాటు స్పెయిన్ గూడా సెమీ ఫైనల్సుకు చేరుకున్నది.

ఇక 'ఏ' వర్గంనుంచి పాకిస్తాన్ ఆస్ట్రేలియాలు సెమీఫైనల్‌లో ప్రవేశించాయి.

'బి' వర్గంలో స్పెయిన్, బెల్జియమ్‌పై 3-0 గోలులతో ఓడించింది.

బి. వి. సత్యనారాయణ వైఫల్యం

టోక్యో, అక్టోబర్ 18: లాంగ్‌జంప్ పోటీలో భారతప్రతినిధి శ్రీ బొండాడ వెంకట సత్యనారాయణ ఫైనల్సుకు అర్హతసంపాదించటంలో విఫలమైనారు.

మొదటి వరుసలోను, మూడవవరుసలోను ఆయన 'ఫౌల్' అయినారు. స్వదేశంలో దూకిన 7.48 మీటర్ల దూరాన్ని ఆయన యిక్కడ తిరిగి దూకలేకపోయారు.

ఆయన బాగా దూకిన రెండవవరుసలో 6.76 మీటర్లుమాత్రం దూకారు. అర్హతా ప్రమాణం 7.60 మీటర్లు.

కుస్తీనుంచి బిషాంబర్ నిష్క్రమణ

టోక్యో, అక్టోబర్ 18: గ్రీకో-రోమన్ రీతి మూడవవరుస కుస్తీనుంచి, బాంటమ్ వెయిట్‌వర్గానికి చెందిన బిషాంబర్‌సింగ్ నిష్క్రమించటంతో ఒలింపిక్‌కుస్తీ టూర్నమెంటును గురించి భారత్ పెట్టుకున్నఆశలు అడియాసలైనాయి.

అయితే కుస్తీదళానికి సంబంధించిన కొన్ని వ్యవహారాలు కొత్త పరిణామాలకు దారితీయవచ్చునని తెలుస్తున్నది.

నలుగురు భారతీయ మిల్లులు, నిన్నటితో తూకానికి రాకుండా పోటీనుంచి తప్పుకున్నారు. వైరి ఉత్తర్వులపైనారు ఆదిభగా చేసిందే లేక స్వయంగా తమంతటతామే తప్పుకున్నదీ యింకా తేలలేదు.

గుర్‌బచన్ ప్రజ్ఞ: ఫైనల్స్‌లో 5 వ స్థానం

టోక్యో అక్టోబర్ 18: ప్రముఖ భారతీయ హర్డర్ గుర్‌బచన్‌సింగ్ నేడు 110 మీటర్ల హర్డిల్స్ పోటీలో రెండుసార్లు 14.0 సెకండ్లతో ముగించారు. 110 మీటర్ల హర్డర్స్‌లో యిది ఆయన రికార్డు మొదటి పర్యాయం ఆదిభగా పరుగుతీసి ఫైనల్సుకు చేరుకున్నారు. రెండవ పందెం, ఆయనను ఫైనల్సులో అయిదవ స్థానానికి తెచ్చింది.

ఒలింపిక్స్‌లో ఫైనల్స్‌కు చేరుకున్న భారత అథ్లెట్లలో గుర్‌బచన్ రెండవవాడు తొలి భారతీయ అథ్లెట్‌రోమ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న మిల్కాసింగ్.

ఒలింపిక్ విశేషాలు

ఒలింపిక్స్‌లో గెలుపు ఖాయమనుకున్న వారిని యిద్దరు విద్యార్థులు ఓడించటం విశేషం.

అమెరికాకు చెందిన పిస్. ఎమ్. హాన్‌సెన్ పోల్‌వాల్ట్ పోటీలో కొత్త ఒలింపిక్ రికార్డు నృష్టించి బంగారు పతకాన్ని సాధించారు.

లాంగ్‌జంప్ పోటీలో బ్రిటిష్ విద్యార్థి విన్‌జేసన్, స్వర్ణపతకాన్ని గెలుపొందారు.

50 కిలోమీటర్ల నడక పందెంలో ఇటలీకి చెందిన అల్బర్టోమెచ్‌స్వర్ణపతకాన్ని పైకి వేసుకున్నారు.

5 వేల మీటర్ల స్వర్ణపతకం బాబ్‌హాల్ (అమెరికా)కు వెళ్ళింది.

400 మీటర్ల స్త్రీల ఫ్రీస్టైల్‌లో ఈతకు నిర్ణయించిన స్వర్ణపతకం అమెరికన్ మహిళ విర్జీనియా డ్యూన్‌కెథ్‌పరమైంది.

200 మీటర్ల సీతాకోకచిలుక పద్ధతి ఈతలో ఆస్ట్రేలియా గజయీతగాడు కెవిన్ బెర్రీ తన పాత రికార్డును మెరుగుపరచి— 2 నిమిషాల 6 6 సెకండ్లు— స్వర్ణపతకాన్ని దక్కించుకున్నారు.

పురుషుల 110 మీటర్ల హర్డిల్స్ స్వర్ణపతకం అమెరికన్ అథ్లెట్ హేస్‌కు వెళ్ళింది.

ఇంకా పురుషుల 4×20 మీటర్ల ఫ్రీస్టైల్‌రిలే ఈత స్వర్ణపతకాన్ని అమెరికా, వాటర్ పోలో ఒలింపిక్ స్వర్ణపతకాన్నిహంగరీ స్త్రీల 4×100 మీటర్ల మెడ్లీ రిలే ఈత స్వర్ణపతకాన్ని అమెరికా, పురుషుల ఫ్రీస్టైల్ మాటింగ్ బంగారు పతకాన్ని ఫ్రెంచ్ పురుషుల హెవీ వెయిట్ స్వర్ణపతకాన్ని రష్యా గెలుచుకున్నాయి.

ఫుట్‌బాల్ బిరుదుకు హంగరీ, సంయుక్త అరబ్ రిపబ్లిక్, జర్మనీ జెకోస్లావేకియాలు రంగంలో నిలబడి ఉన్నాయి.

అమెరికాకు అగ్రస్థానం: రష్యాను ద్వితీయులు

ఒలింపిక్ పతకాల అధికార గణనప్రకారం అమెరికా 68 పతకాలతో 29 స్వర్ణ 20 రజత, 19 కాంస్య) ప్రదమ స్థానాన్ని ఆక్రమించగా సోవియట్ యూనియన్, 40 పతకాలతో (13 స్వర్ణ, 10 రజత, 17కాంస్య) ద్వితీయులుగా ఉన్నారు.

ఒడిన రష్యన్ మహిళా అథ్లెట్ శిరో ముండనం

ఒలింపిక్‌గ్రామం, టోక్యో, అక్టోబర్ 18: బాకెట్‌లో మాజీప్రపంచరికార్డు స్థాపకురాలు రష్యన్ అథ్లెట్ అయిన ఎల్వీరా ఓజోలిన, యూ 16 వ ఒలింపిక్ జావెలిన్ లో 'పోటీలో ఓటమి పొందిన మీదట నరసరి ఒలింపిక్ గ్రామాలోని 'బ్యూటీ పార్లర్' వెళ్లి అందాలుచిందే తన జుట్టునంతటినీ అంటుపెత్తిరా వేయించుకున్నది.

అయిదువిరెట్లకు 130: భారత్ బాట్స్‌మెన్ వైఫల్యం

కలకత్తా, అక్టోబర్ 18: బ్యాక్‌బతన్ గార్డెన్స్‌వద్ద జరుగుతున్న మూడవటెస్టు రెండవరోజు ఆటలో నేడు భారతదేశం పరమదారుణంగా బ్యాట్‌చేసి, వెలుగులేనికారణంగా 20 నిముషాలుముందే స్టంప్స్ ఎత్తివేసేసరికి 130 పరుగులకే అయిదువికెట్లు కోల్పోయారు. భారత్, ఇంతకుముందు ఆస్ట్రేలియాను మొదటి ఇన్నింగ్స్‌లో 174 పరుగులకు 'ఆల్ఔట్' చేసింది.

ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ పోటీలు

హైదరాబాద్, అక్టోబర్ 19: ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ పోటీలు, అక్టోబర్ 27 వ తేదీ నుం. పీ. పీ. పట్టణం ప్రాంతంలో అవుతాయని టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సంయుక్త గౌరవ కార్యదర్శి శ్రీ ఖుర్షీద్ నేడొక ప్రకటన చేశారు.

హైదరాబాద్ ఫుట్‌బాల్ జట్టు గెలుపు

రాయ్‌పూర్ అక్టోబరు 19: ఇక్కడ జరుగుతున్న ఒలింపిక్ పరిధిలో ఇండియన్ ఫుట్‌బాల్ ఫీల్డ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో హైదరాబాద్ రోడ్ లాన్స్‌పోర్ట్ రిక్రియేషన్ క్లబ్ జట్టుకు మధ్యప్రదేశ్‌కు చెందిన మాహా స్పోర్టువిక్టర్‌పై 1-0 గోలులో ఓడించింది.

నాగుల సమస్యకు పరిష్కారం

జయప్రకాశ్ ఆశాభావం

కలకత్తా, అక్టోబరు 18: చెదిమా గ్రామంలో శాంతి సర్దుబాటులోనాగుల సమస్య "తుదకు" సంతృప్తికరంగా పరిష్కారం కాగలదన్న ఆశాభావం తమకు బాగా ఉన్నదని నాగాలాండ్ శాంతిసంఘం సభ్యుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ నేడు ఇక్కడ చెప్పారు.

ఈ చర్చలు నవంబరు మొదటివారంలో తిరిగి కొనసాగవలసి ఉన్నది.

"రాజకీయ లక్ష్యాల సాధనకు ఆయుధాలను వినియోగించుకోరాదు"ని ఉభయపక్షాలు అంగీకారానికివచ్చి ఉండటంప్రస్తావిస్తూ, సంతృప్తికరమైన పరిష్కారం కుదుర్చుకునే అవకాశం కలదని నిన్న కొహిమాసుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ జయప్రకాశ్ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

ఆయుధాలు వినియోగించుకోరాదని ఉభయతక్షాల సూత్రప్రాయంగా అంగీకరించడాన్ని బట్టి ప్రచ్ఛన్న నాగులు వెంటనే ఆయుధాలను విసర్జిస్తారనిగాని, భారత రక్షణ దళాలను ఉపసంహరించటం జరుగుతుందనిగాని భావించరాదని ఆయన చెప్పారు. ఈ ఒప్పందం అమలుకు సంబంధించిన వివరాలను రూపొందించవలసి ఉన్నదనీ, ఉభయపక్షాలవారు ఈ పనిని శాంతిసంఘానికి అప్పగించారనీ వివరించారు.

ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షునికి సన్మానం

ఖమ్మం, అక్టో 17: బెల్లంపల్లిగ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సంఘం, సాంస్కృత సంఘం వారు ఇటీవల ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జలగం కొండలరావుకు సన్మానం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు బెల్లంపల్లి పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ అబ్దుల్‌వహీద్ అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఒక 'పెయింటింగ్'ను శ్రీ కొండలరావుకు బహూకరించారు. తమకు జరిపిన సన్మానానికి శ్రీ కొండలరావు కృతజ్ఞతను వెల్లడించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. కృష్ణమాచార్యులు వందన సమర్పణ చేశారు. హైస్కూలు భవనంలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ జలగం వెంకటరావుగారి చిత్రపటాన్ని శ్రీ రాయ్‌హిరాలాల్ మోరియా ఆవిష్కరించారు.

హిందూస్తాన్ లీవర్‌చే డివిడెండు ప్రకటన

బొంబాయి, అక్టోబరు 18: సన్నమిన్నపు యింపుపుకలో బడి హిందూస్తాన్ లీవర్ 1964 సంవత్సరానికి వాటాకు 60 పైసలు తాత్కాలిక డివిడెండును ప్రకటించింది. డివిడెండును 1964 నవంబరు 4 వ కంపెనీ వున్నకాలంలో సమాయి అయిన వాటాదార్లకు నవంబరు 19 వ తేదీన చెల్లిస్తారు. నవంబరు 6 నుంచి 18 వరకు కంపెనీ ట్రాన్స్‌ఫర్ వున్నకాలను, సభ్యుల రిజిస్టరును మూసివేసి వుంచుతారు.

ములుకనూరు గ్రామీణ సహకార బ్యాంకు

ములుకనూరు, అక్టోబర్ 17: పై బ్యాంకు 8 వ వార్షిక మహాసభ శ్రీ ఎ. కె. విశ్వనాథరెడ్డి అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి శ్రీ పి. చంద్రయ్య 1963-64 సంవత్సరపునివేదికను సమర్పిస్తూ, రు 18116-27 పైసలు నికరలాభము సంపాదించినారు. సభాధ్యక్షులు, డిప్యూటి రిజిస్ట్రార్ (కరీంనగర్ పోల్) శ్రీ బి. సూర్యుల గంగయ్య, పునాసంపిన తరువాత శ్రీ అల్లి రెడ్డి రాజిరెడ్డి వందన సమర్పణచేశారు.

పెకింగ్‌లో వ్యాఖ్యానాలు

కొన్ని ఆసియా రాజ్యాలలో చైనాప్రతిష్ఠ పెరగవచ్చును కాని చైనా ప్రయోగం కైరో విబంధదేశాల ఆధినాయక సమావేశ నిర్మాతకు వ్యతిరేకంగా ఉన్నదని పెకింగ్‌లో పరిశీలకులు అన్నారు. చైనా వార్తాసంస్థలు భారత ప్రధాని శ్రీ శాస్త్రిని, అణ్వస్త్రాల విషయమై కైరోసభలో ఆయనచేసిన సూచనను తీవ్రంగా విమర్శించారు.

చైనాజరిపిన అణ్వస్త్ర ప్రయోగంవల్ల భారత్, చైనా దేశాలమధ్య ఉద్రిక్తత పెరగవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

నేడు పెకింగ్‌లో చైనా పేలుపరించిన ప్రకటనలో చైనా ఇంకా ఎటువంటి అణ్వస్త్రప్రతికాలను చేసుకున్నదో ఆ వివరాలేమీ లేవు.

రష్యా నాలుగు సంవత్సరాలక్రితమే తన అణ్వస్త్ర సాంకేతికులను చైనాకుడి తొలగించింది. చైనా విదేశాంగశాఖ ప్రభుత్వ ప్రకటన ప్రతులను విదేశాంగ దౌత్య కార్యాలయాలకు పంపివేశాయి.

ప్రయోగంగూర్చి ప్రకటించబడిన కొన్ని నిమిషాలకు పందలాది పార్టీ యువకసభ్యులు ఆ వార్తను తెలియచేస్తూ, ప్రభుత్వాన్ని అభినందిస్తూ పెకింగ్ ముఖ్యవీధులలో కరపత్రాలను పంచిపెట్టారు.

జమ్మలమడుగు, అక్టోబరు 17: భారతరాదులో (క్షీణిస్తున్న ఆస్పత్రితో ముద్దనూరు సమితి అధ్యక్షుడు శ్రీ చింతా జయరామ కృష్ణారెడ్డి గత శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఆస్పత్రి డాక్టరు శ్రీ భూతమూపురం నాగభూషణం ప్రజలకు ఆరోగ్య సూత్రాలను వివరిస్తూ ప్రసంగించారు.

విబంధ దేశాలలో చైనాప్రతిష్ఠ పెరగవచ్చు

బ్రిటన్‌లో వ్యాఖ్యానాలు

లండన్, అక్టోబరు 16: చైనా అణ్వస్త్ర పాటవ పరీక్షను జరపటం 'విబంధ' దేశాలలో పెకింగ్ ప్రతిష్ఠను పెంచుతున్నదని, శ్రీ వ్యక్తిపై తొంగిలిచ్చిన అన్ని ప్రతిబంధకాలు గత్యంతరాన్ని తగిలిన పరిణామాలలోనే ఇది సంభవించిందని బ్రిటన్ అధికార వర్గాలవారు అంటున్నారు.

చైనాకు ఈ ప్రయోగంవల్ల సమీప భవిష్యత్తులో పెద్ద ప్రయోజనమేమీ ఉండదని అయితే నూతన ప్రభుత్వంయొక్క బలహీనతవల్ల బ్రిటన్ ప్రతిష్ఠకు తాత్కాలికంగా గ్రహణం పట్టడమ్ము తరుణంలో, అమెరికాలో ఎన్నికల ప్రచారోద్యమంలో రెండు పెద్ద పార్టీలమధ్య అభిప్రాయభేదాలు తీవ్రంగా ఉన్న సమయంలో చైనా ఈ ప్రయోగాన్ని జరిపిందని వారు అన్నారు.

కొత్త ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ విరాయుధీకరణగూర్చి, అణ్వస్త్రాలు వ్యాప్తిని అరికట్టడంగూర్చి తిరిగి రష్యాలో, జపాన్‌తో చైనాతో, చర్చలు ప్రారంభించే ఉద్దేశంతో అమెరికా అధ్యక్షుడితో సమావేశమవ్వాలని ప్రయత్నించవచ్చు సమకూరుటున్నారు.

విరమిస్తున్న ప్రధాని హరోల్డ్ మాక్మిలన్ పెలిసిజన్ ప్రసారంలో మాట్లాడుతూ చైనా అణ్వస్త్రాన్ని ప్రయోగించిన విషయం ఎన్నికలముందు ప్రకటించబడితే వోటర్లు ఆలోచించుకోవటానికి అరు ఉపకరణం కలిగి ఉండేదని అన్నారు.

పెకింగ్‌లో వ్యాఖ్యానాలు

కొన్ని ఆసియా రాజ్యాలలో చైనాప్రతిష్ఠ పెరగవచ్చును కాని చైనా ప్రయోగం కైరో విబంధదేశాల ఆధినాయక సమావేశ నిర్మాతకు వ్యతిరేకంగా ఉన్నదని పెకింగ్‌లో పరిశీలకులు అన్నారు. చైనా వార్తాసంస్థలు భారత ప్రధాని శ్రీ శాస్త్రిని, అణ్వస్త్రాల విషయమై కైరోసభలో ఆయనచేసిన సూచనను తీవ్రంగా విమర్శించారు.

చైనాజరిపిన అణ్వస్త్ర ప్రయోగంవల్ల భారత్, చైనా దేశాలమధ్య ఉద్రిక్తత పెరగవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

నేడు పెకింగ్‌లో చైనా పేలుపరించిన ప్రకటనలో చైనా ఇంకా ఎటువంటి అణ్వస్త్రప్రతికాలను చేసుకున్నదో ఆ వివరాలేమీ లేవు.

రష్యా నాలుగు సంవత్సరాలక్రితమే తన అణ్వస్త్ర సాంకేతికులను చైనాకుడి తొలగించింది. చైనా విదేశాంగశాఖ ప్రభుత్వ ప్రకటన ప్రతులను విదేశాంగ దౌత్య కార్యాలయాలకు పంపివేశాయి.

ప్రయోగంగూర్చి ప్రకటించబడిన కొన్ని నిమిషాలకు వందలాది పార్టీ యువకసభ్యులు ఆ వార్తను తెలియచేస్తూ, ప్రభుత్వాన్ని అభినందిస్తూ పెకింగ్ ముఖ్యవీధులలో కరపత్రాలను పంచిపెట్టారు.

చైనా అణ్వస్త్ర పరీక్ష:

పాక్ ప్రభుత్వ మౌనం: పత్రికల సమర్థన: జపాన్‌లో నిరసన

చైనా ప్రధానికి జపాన్ సోషలిస్టుల కేబుల్: ఆణుబాంబు రాకెట్ ధ్వంసవివరాల సేకరణకు ప్రభుత్వచర్యలు

కరాచీ, అక్టోబరు 18: భారత దేశం అణ్వస్త్రాన్ని పేల్చివేయత్నాలు సాగిస్తోందని - శ్రీ ఆర్ పనాడు ధారత ప్రభుత్వం ఇది పదే పదే తిరస్కరించివున్నది - ఇటీవలే ఆరోపించిన పాకిస్తాన్ ప్రభుత్వం ఇప్పుడు చైనా అణ్వస్త్రాన్ని పేల్చడంపై మౌనం వహించింది. ఇటీ పరీక్షలను వ్యతిరేకంగా వాదనలు చేసిన పత్రికలు కూడా ఇప్పుడు ఆ ప్రసక్తే ఎత్తలేదు. పైగా కొన్ని చైనాను సమర్థించాయి కూడా.

చైనా పరీక్షను తీవ్రంగా ఖండిస్తూ జపాన్ ప్రధాని ఐకేడా ఒక ప్రకటన గావించారు. టోకియో విశ్వవిద్యాలయ విద్యార్థులు గత రాత్రి పెకింగ్ అనుకూల ఓబర్వేస్ చైనీస్ జర్నలిస్టుల అసోసియేషన్ కార్యాలయం ఎదుట చైనీస్ వ్యాపారసంఘం భవనం ఎదుట నిరసన ప్రదర్శనలు గావించారు.

కరాచీ (తత్ "ఢాన్" అన సంపాదకీయంలో పాశ్చాత్యకూటమిలో సభ్యత్వంగల ప్రస్తుత అణ్వస్త్రాన్ని ప్రేల్చగా లేనిది చైనాప్రేలిస్తే అస్తిమితనే ధోరణి కనుబరచింది. ఇలా అణ్వస్త్రసంపన్న వ్యాప్తి, మానవాళికి మరింత ప్రమాదకరంచేసిన అంగీకరిస్తూ అసలు ఈ రకం ఆయుధాల నిర్మాణం, పోటీ పేర్పడం ప్రారంభించినది అగ్రరాజ్యాలేనని హెచ్చరించింది. పైగా తాము ఎవరిపైనా మొదటి సారిగా ఈ అస్త్రాన్ని ప్రయోగించబోమని చైనా హామీ ఇచ్చిన సంగతిని గుర్తిస్తూ పిలుపునిచ్చింది.

చైనాకు ఇకనయినా సమితి సభ్యత్వం లభించేట్లు చూడాలని అమెరికాకు "మార్నింగ్ న్యూస్" సలహా ఇచ్చింది. ఆ విధంగా ప్రపంచ యుద్ధం ప్రమాదాన్ని నివారించవచ్చునని అప్పుడు భారత్‌ను శక్తివంతమయిన సైనిక దేశంగా రూపొందించే అర్హంలేని విధానాన్ని బ్రిటన్, అమెరికా, రష్యాలు వదులుకోగలవని సూచించింది.

చైనా అణ్వస్త్రం ఆసియా దేశాలకు గొప్ప రాజకీయ, మానసిక సమస్యలను సృష్టిస్తాయని జపాన్ ప్రధాని ఇకేడా తాము చికిత్సపొందుతున్న ఆస్పత్రినుంచి ఒక ప్రకటనచేశారు. రష్యా—చైనా మైత్రణను ఈ ప్రేలుడు మరింత ఉధృతంగావించగలదని జపాన్ విదేశాంగశాఖ విశ్వసిస్తున్నది. 1963 మాస్కో వప్పందంపై చైనా సంతకం పెట్టేట్లు ప్రపంచ ప్రజాభిప్రాయం వత్తిడి చేయాలని జపాన్ ప్రభుత్వం పేర్కొన్నది. జపాన్ సోషలిస్టుపార్టీ దేశవ్యాప్తంగా విరసన తెలిపాలని ప్రజలను కోరింది. పార్టీ అధ్యక్షుడు శ్రీ జాబారో కమాబాను స్వయంగా తమ నిరసనను చైనాప్రభుత్వానికి పంపారు.

అమెరికా అణ్వస్త్ర ప్రయోగానికి గురియైన నాగసాకి ప్రజలు పెకింగ్‌కు ఒక కేబుల్ పంపారు. ప్రస్తుతం పెకింగ్‌లోవున్న జపాన్ సోషలిస్టుపార్టీ ప్రతినిధివర్గం చైనా చర్యను నిరసిస్తూ ఒక ప్రకటనచేసింది. అన్నిరకాల అణ్వస్త్రపరీక్షలను నిషేధించాలని కోరుతూ ఒక అంతర్జాతీయ సమావేశం ఏర్పాటు చేయిందడానికి జపాన్ సోషలిస్టుపార్టీ ప్రయత్నిస్తున్నది. ఒక్క జపాన్ కమ్యూనిస్టుపార్టీ మాత్రం "ఇది ఆత్మరక్షణ కుద్దేశించబడిన అస్త్రం"గా వర్ణించింది.

ఈ ప్రేలుడు వలితంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో అణు ధార్మిక ధూళి సమీపం గురించిన వివరాలు సేకరించి దానిని ఎదుర్కొనే చర్యలు, తీసుకునేందుకు జపాన్ ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యస్థానం ఏర్పాటు చేసింది. మూడు జెట్ విమానాలు మూడు హెలికాప్టర్లు అప్పటికే బయలుదేరి వెళ్ళాయి.

ఈ ప్రేలుడు యావత్తు ప్రపంచానికి దిగ్భ్రాంతి కలిగించిందని భారత కైత్యేలమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లండాలో ఒక విద్యాశాల రజతోత్సవ సభలో వెల్లడించారు. బాధ్యతారహితంగా పర్యవసించారు చేతులలో ఇట్టి అస్త్రం వుంటే ప్రపంచానికి ప్రమాదం కలుగవచ్చునని హెచ్చరించారు. అయినా భారత ప్రజలకు భయం అనవసరమని, ఈ అస్త్రం కంటె శక్తివంతమయిన ఆధ్యాత్మిక శక్తి, జ్ఞానాన్ని, మహాత్మాగాంధి, నెహ్రూలు మనకు ప్రసాదించిపోయారని అన్నారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 19: (శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్) హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	85/95
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	35/37.50
4. వనుపు	162/175
5. కందులు:	95/100
6. ఎర్రకందులు (చిన్నవి)	92/96
7. పెసలు	79/80.00
8. మినుములు:	60/62.50
9. అలసందలు	
10. శనగలు	92/100.00
11. ఉలవలు	75/00
12. బెల్లము	65/75.00
13. మిర్చి	150/225
14. చింతపండు	75/115
15. ఉల్లిగడ్డ	35/46.00
16. గోధుమలు	140/150

వెనకబడివున్న ప్రజల సంక్షేమం

ప్రణాళికాసంఘంచే కార్యబృందం ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: వెనకబడి వున్నతరగతుల ప్రజల వ్యవహారాన్నిగూర్చి పరిశీలన జరిపి వారి అభ్యుదయానికిగాను వార్షిక ప్రణాళికలో చేర్చవలసిన కార్యక్రమాలపై సలహా ఇచ్చేందుకుగాను ప్రణాళికాసంఘం ఒక కార్యబృందాన్ని ఏర్పాటుచేసింది.

ఈ కార్యబృందానికి అధ్యక్షులుగా డా. వి. కె. ఆర్. వి. రావు పనిచేస్తారు. ఇందులో 25 మంది నిపుణులను సభ్యులుగా నేశారు.

'ప్రత్యక్షపన్నులఎగవేత బాగా ఎక్కువఅయింది'

కేంద్ర ఆర్థికమంత్రి వెల్లడి: ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరణ

బెంగుళూరు, అక్టోబరు 18: ప్రణాళిక అనులుకు అవసరమైన సాధనసంపత్తిని సమకూర్చుకొనటం అభివృద్ధి కృషిలో ప్రధాన సమస్యగా ఉన్నదనీ, ప్రత్యక్షపన్నుల ఎగవేత చాలాఎక్కువగా ఉన్నందున ఈనాడు మనకు తగినంత సాధనసంపత్తి సమకూరటం లేదనీ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ఇక్కడ అన్నారు.

"శిక్షణకి రానిదబ్బును బయటపెట్టించడానికి ఇటీవల జరిగిన కొన్ని ప్రయత్నాల వల్ల, పన్ను ఎగవేత ఎంత ఎక్కువగా జరుగుతోందో సూచితమైంది"అని కూడా ఆర్థిక మంత్రి తెలియజేశారు.

అభివృద్ధి అంత ఎక్కువగా సమకూరని ప్రాంతాలలో పన్నువసూళ్ళు బాగా జరుగుతున్నాయనీ, పెద్దరకం, మధ్యరకం వ్యాపారం జరిగే పెద్ద పట్టణాలలో పన్ను ఎగవేత విపరీతంగా కొనసాగుతున్నదనీ. ఇలాంటివాళ్ళు లక్షరూపాయలు ఆర్జిస్తున్నవారు పైతం ఆదాయపుపన్ను అధికారుల తనిఖీనుంచి తప్పించుకుంటున్నారనీ, శ్రీ కృష్ణమాచారి ఇక్కడ ఆదాయపుపన్ను కమీషనర్ల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ వివరించారు.

ఆదాయపుపన్ను శాఖ అధికారులకు సోదా చేసే అధికారం ఇవ్వటం ఇటీవల ప్రభుత్వం తీసుకున్న చర్యలలో ఒకటనీ, ఈ చర్య తీసుకోక తప్పింది కాదనీ, అయినప్పటికీ, ఈ సోదాలను అతి జాగ్రత్తగా కొనసాగించవలసి ఉంటుందనీ శ్రీ కృష్ణమాచారి చెప్పారు

వాలుగవ ప్రణాళిక అంతానికి ప్రత్యక్ష పన్నులవల్ల రు 1,000 కోట్లకుపైగా ఆదాయం వస్తుందనీ, ప్రభుత్వ ఆదాయంలో అధికభాగం ప్రత్యక్ష పన్నులద్వారా సమకూర్చుకున్నదే కావాలనీ ఆయన అన్నారు. పన్నులు వసూలు వ్యవహారానికి నూతనరూపం ఇవ్వేందుకు 1964 పైనాన్స్‌చట్టం పెక్కు మార్పులు చేసిందనీ, తన వాదాన్ని నిరూపించుకోవలసిన బాధ్యత ఇప్పుడు పన్ను చెల్లింపుదారులమీదనే ఉన్నదనీ, వివరించారు.

1956 నుంచి జీవనవ్యయం క్రమక్రమంగా పెరిగిపోతోందనీ, డబ్బు విరివిగా వాడకంలోకి రావటమే ఇందుకు కారణమనీ ఆర్థికమంత్రి తెల్పారు. ద్రవ్యోల్బణానికి ప్రధానకారణం లెక్కలోకిరాని డబ్బు, వాడకంలోకి రావటమేనని, పన్నులలో వ్యాపారానికి ఇలాంటి డబ్బు పెట్టుబడిగా వినియోగపడుతోందనీ, ప్రభుత్వము ఈ డబ్బును సరిగ్గా పట్టుకోలేకపోతున్నందున పన్ను వసూళ్ళు కట్టుదిట్టముగా జరగడంలేదనికూడా ఆయన చెప్పారు.

లెక్కలోకిరాని డబ్బును బయటకు తీయడానికి ప్రభుత్వం పెక్కు చర్యలను రూపొందించిందనీ, తమ సిబ్బందితో తగు సమాలోచనలు జరిపిన తరువాత కమీషనర్లు ఈ చర్యలను అమలుచెయ్యాలని శ్రీ కృష్ణమాచారి సూచించారు.

ఆర్థికమంత్రి అంతకుముందు బెంగుళూరు ప్రాంతం ఆదాయపుపన్ను అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, పదేపదే పన్నులు ఎగవేసేవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలనీ, అయితే కొద్దిపాటి ఆదాయాలు వచ్చేవారి విషయంలో కాస్త ఉదారంగా వ్యవహరించాలని సూచించారు.

పన్ను మదింపు శీఘ్రంగా జరిగిపోతే, అపీలీకి అవకాశం తగ్గుతుందని శ్రీ కృష్ణమాచారి చెప్పారు. గతసంవత్సరం రు 532 కోట్ల మేరకు ప్రత్యక్షపన్నులు వసూలు అయ్యాయనీ, ఉత్తరోత్తరా ఈ వసూళ్ళు ఇంకా ఎక్కువ అవుతాయనీ తెల్పారు.

జయప్రకాశ్ కార్యక్రమం

కలకత్తా, అక్టోబరు 17: సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ మధ్యాహ్నం కోహిమానుంచి ఇక్కడకు వచ్చారు.

భారత ప్రభుత్వ ప్రతినిధులకు, ప్రచ్ఛన్న నాగ నాయకులకు మధ్య ఈ వెల ప్రారంభంలో శాంతిచర్చలు ఆరంభమైనప్పటినుంచి శాంతి సంఘం సభ్యుడుగా శ్రీ నారాయణ్ కోహిమాలోనే ఉంటున్నారు.

27 వ తేదీన తాము తిరిగి కోహిమాకు వెడతామనీ, అప్పుడు ఆ ప్రాంతంలోని పేమ నాగులు ఏర్పాటు చేసుకుంటున్న ఒక ముఖ్యమైన సమావేశానికి హాజరుకాగలమనీ (శ్రీ నారాయణ్ పి. టి. ఐ. విలేఖరికి తెల్పారు. (పేమా నాగులు, నాగులలో గొప్ప వీరులు, ప్రచ్ఛన్న నాగ నాయకులలో చాలామంది ఈ వర్గానికి చెందినవారే.)

శ్రీ జయప్రకాశ్ రేపురాత్రి పట్నాకు బయలుదేరి వెడుతున్నారు. ఆతరువాత కాషీ వెడతారు. కోహిమాకు తిరిగి వెళ్ళేలోగా ఢిల్లీకికూడా వెడతారు.

పెన్నార్‌లో బోటు ప్రమాదం

పేరం, అక్టో 18: కృష్ణగిరి రిజర్వాయర్‌కు ఎగువగా పెన్నార్‌నదిలో మొన్న శుక్రవారంనాడు బోటుప్రమాదం జరిగింది.

ఆ బోటులో 17 మంది ప్రయాణికులు వున్నారు. నదివరదల్లో వుంది. వడవ అనదిని దాటుతున్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది.

ఈ 17 మంది లోను 15 మంది ఈదుకుని ఒడ్డుకు వచ్చారు. మిగిలిన ఇద్దరి సంగతి ఇంకా తేలలేదు. వారికోసం గాలింపు జరుగుతున్నది.

పాకిస్తాన్‌లో ఎన్నికలు

నామినేషన్లు దాఖలు ప్రారంభం

కరాచీ, అక్టోబర్ 17. పాకిస్తాన్‌లో జరుగనున్న ఎన్నికలకు సంబంధించి పశ్చిమ పాకిస్తాన్‌లో ఈనెల 15-వ తేదీనుంచి నామినేషన్లు దాఖలు చేయడం ప్రారంభమైంది. ఈ నామినేషన్లపై ఇవ్వాళ్ళు, రేపు, ఎల్లుండి 'స్క్రూటినీ' జరుగుతుంది. 20-వ తేదీన ఉపసంహరణలకు గడువు.

600 మంది రిటర్నింగ్ అధికారులు నామినేషన్ పత్రాలను గ్రహించేందుకు ఏర్పాటు చేయబడ్డారు.

అక్టోబర్ 31-న పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రాంతీయ ప్రజాస్వామ్యపు ఎన్నికలు ప్రారంభమౌతాయి. నవంబరు 9-తో అంతమౌతాయి.

ఆంధ్రవిశ్వవిద్యాలయం సెనేటు సభ్యులు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టో 18: ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటుకు ఇటీవల జరిగిన ఎన్నికలలో శాసనసభ సభ్యులు ఆరుగురు, శాసనపరిషత్తు సభ్యులు ఇద్దరు ఎన్నికైనట్టు ప్రకటించబడింది.

శాసనసభనుండి ఎన్నికైన సభ్యులు:- శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, వేములపల్లి శ్రీ కృష్ణ, చన్నబలిరెడ్డి, కీర్తిచంద్రదేవ్ చేనల మదుగు రామయ్యచౌదరి' బట్టం శ్రీ రామమూర్తి.

శాసనపరిషత్తు నుండి ఎన్నికైనవారు:- శ్రీ షేక్ గాలిబ్, అప్పనపల్లి అప్పన్న దొర.

సెనేటుకు కొత్తగా ఎన్నుకోబడిన ఈ సభ్యులు 1964 అక్టోబరు 1 వ తేదీనుండి ఆరుసంవత్సరాలపాటు సభ్యత్వం వహిస్తారు.

2 వేల టన్నుల సన్నబియ్యం: మద్రాసుకు ఆంధ్ర సప్లయ్

శ్రీ బలరామిరెడ్డి వెల్లడి

హైదరాబాదు, అక్టో 19: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్రాసుకు 2,000 టన్నుల సన్నబియ్యం సరఫరా చేయటానికి అంగీకరించిందని రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ బలరామిరెడ్డి నిన్న ఇక్కడ వెల్లడిచేశారు.

మద్రాసుమంత్రి శ్రీ మనార్డియార్ నిన్న శ్రీ బలరామిరెడ్డిని కలుసుకుని ఆంధ్రనుండి మద్రాసుకు బియ్యం సప్లయ్‌లను రవాణాచేసే సమస్యనుగూర్చి చర్చించారు.

ఇదివరలో సెప్టెంబరు-అక్టోబరులోమద్రాసుకు 32,000 టన్నుల బియ్యాన్ని రవాణా చేయాలని ఆంధ్రప్రదేశ్ సంకల్పించినది, అ మొత్తంలో మద్రాసుకు ఇంతవరకు 5,000 టన్నులుమాత్రమే చేరినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ మద్రాసుకు సాయపడగోరుతున్నదని, కాని రాష్ట్రంలోని పరిస్థితిని మదింపువేసి మిగులు నిల్వలనుమాత్రమే విడుదల చేయవలసి ఉన్నదని శ్రీ బలరామిరెడ్డి తెల్పారు. కొద్దిరోజుల తర్వాత కొత్తపంట రాగానే మద్రాసుకు ఉప్పుడు బియ్యం నిల్వలను రవాణా చేయటం సాధ్యం కాగలదని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

చౌకదుకాణాలతో పాటు స్వేచ్ఛావ్యాపారం-రాజాజీ

మదరాసు అక్టోబరు 18: పప్పుయి కేంద్రాలవద్ద అధికారులు విధించిన ప్రతిబంధకాలను అన్నిటినీ తొలగించి, మామూలుగా జరిగే వ్యాపారాన్ని, నిర్బంధ యత్నాలనుంచి విముక్తి చేసే పక్షంలో బియ్యం సప్లయి విషయంలో ప్రస్తుతం మదరాసు రాష్ట్రం అంతటా ఏర్పడిఉన్నదుర్ల పరిస్థితి సుగమం కాగలదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి తెలియజేశారు.

పైన్నేటు వ్యాపారస్థులు భద్రంగా సరుకు రవాణా చేసుకునేటట్లు హామీ యివ్వాలని గూడా ఆయన సూచించారు. అప్పుడు ధరలు క్రమబద్ధమై పరిస్థితి మెరుగు పడుతుందన్నారు.

లేనిపక్షంలో, పరిస్థితి మరింత ఘోరంగా తయారై వ్యాధికంటె చికిత్సే ప్రమాదకరంగా పరిణమించగలదని వేడుక్కడ జరిపేసిన ఒక ప్రకటనలో రాజాజీ హెచ్చరించారు'

"బియ్యపు వ్యాపారంలో ప్రభుత్వం తల దూర్చటంవల్ల, పరిస్థితి అల్లకల్లోలంగా తయారైంది. ప్రభుత్వసహాయంతో ఏర్పాటైన ఆ కొద్ది చౌకధర దుకాణాలు బాగానే ఉన్నవి. కాని, మొత్తం గిరాకీ అవి ఎంత మాత్రం చాలవు. విస్తారమైన స్వేచ్ఛా వ్యాపారం ఎట్టి ఒడుదుడుకులు లేకుండా సాఫీగా సాగినప్పుడే యీ చౌక దుకాణాలవల్ల ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రంలో యిప్పుడేర్పడిన యీ దారుణపరిస్థితి మూలంగా, ప్రతిచోటా లూటీలు. దొమ్మీలు చెలరేగి రవాణా అంతా తల క్రిందులైపోయింది. పైన్నేటు బియ్యపు వ్యాపారస్థులు భయపడిపోవటంతో ప్రతిష్టంభన ఏర్పడ్డది. నగరంలో పరిస్థితి ఘోరంగాఉంది. ఇతరత్రా గూడా ఇదేవిధంగా వుండివుండాలి. పప్పుయి కేంద్రాలవద్ద అధికారులు విధించిన అడ్డంకులను అన్నిటినీ తొలగించటానికి. నిర్బంధ యత్నాలనుంచి మామూలువ్యాపారాన్ని విముక్తి చేయటంద్వారా ధరలను క్రమబద్ధం చేయటానికి చర్యలు తీసుకునేసమయంలో పరిస్థితిని బాగుపరచవచ్చు" అని రాజాజీ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

కొలంబో రైలుప్రమాదంలో మొత్తం 30 మంది మృతి

కొలంబో అక్టోబరు 19: కొలంబో సమీపంలో ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగింది. ఈ ప్రమాదంలో ఇంతవరకు 30 మంది మరణించారు. నిన్నటి వార్తలవల్ల 20 మంది మరణించినట్లు తెలిసింది. ఇప్పుడు ఇంకో 8 మంది క్షతగాత్రులు మరణించడంతో మృతుల సంఖ్య 30 అయింది.

భారత్‌లో 109 మంది విదేశీవ్యవసాయ నిపుణులు

న్యూఢిల్లీ, అక్టో 18: వ్యవసాయము,వ్యవసాయానికి సంబంధించిన రంగాలలో ప్రత్యేక అవసరాన్నిగల వివిధ విషయాలపై కేంద్ర వ్యవసాయశాఖకు తదితర కేంద్ర సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాయిస్తూ, సహాయపడటానికి ప్రస్తుతం భారతదేశంలో 109 మంది విదేశీ నిపుణులుఉన్నారు.

వీరిలో అధిక సంఖ్యాకులు, ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ, రాక్ ఫెల్లర్ సంస్థ, ఫోర్డ్ సంస్థ లాంటి అంతర్జాతీయ సంస్థల నవోదు కార్యక్రమాల క్రింద వచ్చి ఉన్నారు.

పోషణ, పశుగణాభివృద్ధి, పైరుదీడల అదుపు, వ్యవసాయ పరపతిలాంటి అంశాలపై వీరు ప్రభుత్వానికి సంస్థలకు సలహా యిస్తున్నారు.

అయిదేళ్లు హెచ్చింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 18: తెలంగాణా ప్రాంతంలో నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు, సాంకేతికేతర ఉద్యోగులకు జరిపే సరాసరి నియామకాలల్లో తెలంగాణా వారికి వయస్సు విషయంలో యిచ్చే రాయితీని అయిదేళ్ళకు పెంచారని ప్రభుత్వ నోటీసు తెలుపుతున్నది.

ఈ రాయితీ 1964 మార్చి 31 వ తేదీ వరకు అమలులో ఉంటుంది. ఇందుకు ఒక అర్హతాపత్రాన్ని (ఎలిజిబిలిటీ సర్టిఫికేట్) చూపించేవారికి మాత్రమే ఈ రాయితీనిస్తారు.

రాత్రి 8-30 కు ప్రధాని రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ అక్టోబరు 19: ఇవ్వాళ్ల రాత్రి 8-30 కు ప్రధాని శ్రీ శాస్త్రి రేడియోలో ప్రసంగిస్తారు. అక్టోబరు 20 వ సాయంత్ర 6-35 కు సైనిక బలాలకు సందేశం ఇస్తారు.

మంచి పుస్తకాలు

ఆధ్యాత్మిక పుస్తకములు, ప్రత్యేకంగా నవ్వించే కొన్నివందల చిన్నకథలున్న గొప్పపుస్తకం వెల రూ 3-50 చేతికి పనులు: పరిమళాలు, విలాస వస్తువులు, వివిధ మందులు ఎన్నో రకాలు సులభంగా చేసే మార్గాలు వెల రూ 3-50 స్వస్థిత రక్షణాస్త్రాలు: మారణాయుధములకు భటులకు పెంచగలిగేవి ఆరోగ్యసంబంధ కామసూత్రాలు రూ 3-50. భక్తుభక్తులు బలరాం, శ్రీనివాస్ ఎగ్జిక్యుటివ్ స్టోర్స్ మీకు కావలసినవి వి.పి.పి పోస్టులో పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

కావలెను

నెం 1 కి 120 మొదలు 220 వరకు జీతం పొందగల టెలిఫోను ఆపరేటర్లు, టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్లుగను SSLC, Matric Pass (or) fail విద్యార్థి, విద్యార్థినులకు శిక్షణ యివ్వబడును. వివరములకు రు. 1 M. O. చేయుము. Vice Principal, S. V. U. T. T. College, Bandla St. Tirupathi (Regd. By Govt.)

"అబ్బాయి మన జీవితమే ఈ పొలము"



ఆరోగ్యవంతమైన జీవనానికి పుష్టికర ఆహారం తీసుకున్నట్లే మనం పొలం పంటలతో పచ్చగా ఉండడానికి భూమికి సత్తువ పెట్టాలి.

నటరాజ సూపర్ ఫాస్ఫేటు మరియు యస్ పి కె కలగలుపు ఎరువులు

ఉపయోగించి మీ పొలాన్ని పచ్చగా ఉంచండి.

నటరాజ సూపర్‌ఫాస్ఫేటు మీ భూమికి అతి త్వరగా సమంగా అవశ్యకమైన ఫాస్ఫేటు మూలవస్తువును సరఫరాచేసి అత్యధిక పలసాయాన్ని పొందిస్తుంది. యస్‌పికె కలగలుపు ఎరువులు రక రకాల భూములకు, పంటలకు, మొక్కలకు అనుగుణ్యంగా ప్రత్యేక పాళ్ళలో లభిస్తాయి.

తయారుచేయువారు: ప్రిమియర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ బిల్డింగ్, 151, మౌంటు రోడ్డు, మద్రాసు-2
విక్రయ స్థలము: కృష్ణ భవనము, కడలూరు యస్.టి.
ఫ్యాక్టరీ: కడలూరు ఎ.టి.



ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కలకత్తా-11

డిస్ట్రిబ్యూటర్లు: మద్రాసు రాష్ట్రమునకు: ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్, 26, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు-1, ఫోన్: 23615 & 24906.
బ్రాంచి: 143, ఉత్తరఅవని మూల వీధి, మదురై-1. కేరళలో బ్రాంచి: మహాత్మాగాంధీరోడ్, ఎర్నాకులం-6.



హోటల్స్ మరియు రెస్టారెంట్లు... వైద్యశాలలు మరియు హాస్టల్స్ ధనమును మరియు కాలమును పొదుపు చేయుటకు



CALGAS

కాల్‌గాస్ వాడండి

కాల్‌గాస్ నిలకడయైన పుష్కలమును కలిగిస్తూ మీ వంటచేయుటలోగల కాలమును తగ్గిస్తుంది. బాటలసీవప్పుడు వెలిగించుటకు, ఆర్పుటకు అనుకూలముగవుండును. ఈ విధముగ కాల్‌గాస్ మీ కాలమును, ధనమును వృధాకానీయదు.

కాల్‌గాస్ సురక్షితమైనది

కాల్‌గాస్ ఉక్కు సిలిండర్లలో రికేజి, తప్పుగ ఉపయోగించుట మొదలైన ప్రమాదములు నివారించుటకు స్పెషల్ టేస్టీ టెస్ట్‌తో నిరపాయముగా మీవద్దకు వస్తుంది.

హోమ్ డెలివరీ సర్వీసు అభించును

A CALTEX PRODUCT

ఈస్ట్ కోస్ట్ గాస్ కంపెనీ

రామనాథ్ లిమిటెడ్, విశాఖపట్నం-2. ఫోన్: 879. * మద్రాస్ సిలిండర్ గాస్ కంపెనీ (ప్రై) మద్రాసు-28. ఫోన్: 71 మద్రాసు-28. 48/9/5, ద్వారకా నగర్, రోడ్, గవర్నర్‌పేట సెంటర్, బెజ్వాడ్, సూర్యబాగ్, విశాఖపట్నం-2. (సేలర్స్), 4వ లైను, (బాడీపేట) పై. లి., 37, తిరువేంకటం వీధి, హాస్పిటల్, గంజాంవారి వీధి, కాకినాడ. * విజయవాడ గాస్ కంపెనీ, ప్రకాశం వెదుట, బి.ఎన్.టి. రోడ్, ఏలూరు. ఫోన్: 2411. * గాస్ & జనరల్ రోడ్, రాజమండ్రి. ఫోన్: 117. * వి. వరదరాజ పరమణ ఏజెన్సీస్, గంజాంవారి బజేటి మునిసిపల్ పార్కు ప్రసాద్ గ్యాస్ కం., ప్రైవేటు లిమిటెడ్, పెద్దవారి వీధి, విశాఖపట్నం. ఫోన్: 86. ఫోన్ నెం: 10.

అమృతాంజన్
అమృతాంజన్ లిమిటెడ్.
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ ఆశ్వయుజ శు॥ చతుర్దశి 1964 సం॥ అక్టోబర్ 20 మంగళవారం
మం॥ చతుర్దశి ప. 12-25; రేవతి రా. 2-45; వర్జ్యం ప. 3-23 ల 4-54 కు.
శు॥ పూర్ణిమ అక్టోబర్ 21 బుధవారం
బు॥ పూర్ణిమ ప. 10-15; అశ్విని రా. 1-4; వర్జ్యం రా. 9-20 ల 10-50 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణుఁడు పరమధర్మవథములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ ఆశ్వయుజ శు॥ చతుర్దశి
మంగళవారం

చైనా అణ్వస్త్రం

చైనా అణ్వస్త్రాన్ని నిర్మించిందనీ, ఏ క్షణానైనా పరీక్షించడానికి సిద్ధంగా ఉన్నదని కొంతకాలంగా అనుకుంటున్నదే అయినా, తీరా మొన్న ఆ అస్త్రాన్ని చైనా ప్రేల్చిందన్న వార్త ప్రపంచంలో చాలా మందికి విభ్రాంతి కలిగించింది. కైరోలో సుమారు 50 రాజ్యాలు సమావేశమై అణ్వస్త్రాలు నిర్మించరాదని, నిర్మించిన అస్త్రాలను పరీక్షించరాదని చేసిన విజ్ఞప్తిని చైనా అశ్రుక్షణంలోనైనా ఆలకించి కొంత విజ్ఞతతో ప్రవర్తించగలదన్న ఆశ పెట్టుకుని ఉండటమే ఇందుకు కారణం. కాని కైరో మహాసభ సమాప్తమై వారంరోజులైనా తిరగకముందే అణ్వస్త్రాన్ని ప్రేల్చిందంటే, కైరో మహాసభ రాజ్యాలపట్ల చైనాకు ఏపాటి గౌరవం ఉన్నదో తెలుస్తూనే ఉంది. చైనా ఈ దుశ్చర్య ఆసియా ఆఫ్రికా దేశాలకు అవమానకరం; ప్రపంచంలో శాంతికి, శాంతియుత సహజీవన ఉద్యమానికి వెన్నుపోటు.

అయితే చైనా ఈ రకంగా ప్రవర్తిస్తుందని, ప్రపంచంలో శాంతి, సహజీవనాలను గురించి ధర్మపన్నాలు వల్లిస్తున్నా వాటిలో చైనాకు ఈషణ్మాత్రమైనా సమ్మకంలేదని ఏనాడో తేలిపోయింది. అణ్వస్త్రాలు సంపాదించి అగ్రరాజ్యాలలో ఒకటనిపించుకోవాలన్న ఉబలాటమేగాక, ఆ అస్త్రాల బలంతో ఆసియాపైనా, వీలైతే ప్రపంచంపైనా ఆధిపత్యం సంపాదించాలని చైనా దురుద్దేశ్యం. అందువల్లనే క్రితం సంవత్సరం అణ్వస్త్రపరీక్షలు నిషేధిస్తూ మాస్కోలో కుదిరిన ఒప్పందంపై బ్రిటన్, అమెరికా, రష్యాలుసహా నూరు రాజ్యాలకు పైగా సంతకాలుచేసినా, చైనా చేయలేదు. పైపెచ్చు ఆ ఒప్పందాన్ని తెగనాడుతూ నెలల తరబడీ ప్రచారోద్యమం సాగించిన విషయం తెలిసినదే. అణ్వస్త్రాల విషయంలో అగ్రరాజ్యాల గుత్తస్వామ్యాన్ని బ్రద్దలుకొట్టడమే తమ లక్ష్యమని బాహాటంగా చెబుతూ, పగలూరాత్రీ ఈఅస్త్రాన్ని ఇంత త్వరలో నిర్మించి చైనా ప్రేల్చింది.

ఇంతమాత్రాన అగ్రరాజ్యాల గుత్తస్వామ్యాన్ని చైనా బ్రద్దలు చేయగలిగిందా, అణ్వస్త్రశక్తి సమన్వితమైన రాజ్యంగా తయారుకాగలిగిందా? ఏదో ఒక నాటుబాంబులాంటిఅణ్వస్త్రాన్ని ప్రేల్చడంతో ఏదో ఒరిగినట్లు కాదని, చైనా నిజమైన అణ్వస్త్రాన్ని నిర్మించి, అణ్వస్త్ర శక్తిగల రాజ్యమనడానికి అధమం రెండు దశాబ్దాలైనా అవుతుందని అణ్వస్త్రాల విషయం తెలిసిన విషయజ్ఞులభావం. ఫ్రాన్స్ తొలి అణ్వస్త్రాన్ని పరీక్షించి ఐదు సంవత్సరాలైనా ఈనాటికీ, అణ్వస్త్రరాజ్యాలలో చెప్పుకోతగ్గది కాలేదు. అదీగాక అణ్వస్త్రాలను తగినంత సంఖ్యలో నిర్మించడం ఒకఎత్తు; వాటిని ప్రయోగించడానికి కావలసిన బాంబర్లు, రాకెట్లు వగైరా నిర్మించడం ఒకఎత్తు. పైనా ఇది సాధించడంగాని, అగ్రరాజ్యాలతో దీటుకావడం గాని ఇప్పటి పరిస్థితిలో సాధ్యమయ్యేదికాదు.

అయితే చైనా అణ్వస్త్ర పరీక్షకు సైనికంగా పెద్ద ప్రాముఖ్యం లేనప్పటికీ, అణ్వస్త్రాలు లేని రాజ్యాలను, ముఖ్యంగా ఆసియా రాజ్యాలను హడలగొట్టిలోబరుచుకోడానికి ఉపయోగపడుతుంది. ఇదివరలో అమెరికా రష్యాలు అణ్వస్త్రాలు పోటాపోటీలుగా నిర్మించి పరీక్షించి నప్పుడుగాని, బ్రిటన్ ఫ్రాన్స్‌లు అణ్వస్త్రాలు కట్టినప్పుడుగాని ప్రపంచంలో ఎవరూ ఇంతగా భయపడలేదు. భయపడకపోవడానికి కారణం అవి శక్తివంతమైన అస్త్రాలు కావనికాదు. ఆత్మరక్షణకోసమే అవి ఆఅస్త్రాలను నిర్మించాయని, నాగరికత సభ్యతగల దేశాలవడంచేత అవి సంయమనంతో వ్యవహరించగలవని నమ్మకం ఉండటమే. చైనావిషయంలో ఇందుకు ఆస్కారంలేదు. దురాక్రమణ తత్వం, యుద్ధోన్మాదం పెంచుకున్న దేశం ఇది.

ఇటువంటి దేశంవద్ద అణువు బాంబువంటి మహామారణాస్త్రం ఉండటం, పిచ్చివాడిచేతిలో రాయివంటిది. చైనా అణ్వస్త్రపరీక్షపై ఒక్క భారతదేశంలోనేగాక ప్రపంచవ్యాప్తంగా భయాందోళనలు వ్యక్తమవడం ఇందుకే. తమకు తామై అణ్వస్త్రాన్ని ముందుగా ఎవరిపైనా ప్రయోగించమని చైనాప్రభుత్వం హామీఇచ్చినా, చైనా ధోరణి ఎరిగినవారెవ్వరూ ఈ హామీని విశ్వసించలేరు. చైనా ప్రమాదాన్నెదుర్కోడానికి ఇప్పుడిక అణ్వస్త్ర నిర్మాణరహస్యాలు తెలిసిన రాజ్యాలు వాటిని నిర్మించడానికి, ఆ తాహతులేని రాజ్యాలు ఇతరులనుండి పొందడానికి ప్రయత్నించే ప్రమాదం ఉంది. ఇదే జరిగితే ఇంతకాలం ఉద్రిక్తతను, ప్రచ్ఛన్నయుద్ధాన్ని నిర్మూలించడానికి చేసిన ప్రయత్నమంతా వృథాఅయి, ప్రపంచం ఘోరమైన స్థితిలో పడుతుంది.

కనుక ప్రపంచంలో సుస్థిరమైన శాంతి భద్రతలు కోరేయావన్నంది, ఈ ప్రమాదాన్ని గుర్తించి చైనాను అదుపులో పెట్టడానికి పూనుకోవాలి. సమితిలోనూ, నిరాయుధీకరణచర్చలలోనూ చైనాకు ప్రవేశం కల్పించి అణ్వస్త్రపరీక్షల నిషేధ ఒప్పందానికి చైనాకూడా కట్టుబడేట్లు చేయడం, ఆ తరువాత అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించి సమగ్ర నిరాయుధీకరణ సాధించడం, ఈలోగా అణ్వస్త్రాలుగల అగ్రరాజ్యాలు స్వేచ్ఛాప్రపంచం రక్షణకు సమష్టిగా హామీ ఇవ్వడం అవసరం.

అల్లూరి పేర స్కాలర్‌షిప్

హైదరాబాద్, అక్టోబర్ 18: చిత్తూరు సైన్సు కళాశాలలో అల్లూరి సత్యనారాయణరాజు స్మారక ఉపకారవేతనవిధి ఏర్పాటు అయింది. అర్హతగల్గిన పేద విద్యార్థికి నెలకు రూపములో ఉపకారవేతనము ఇస్తారు.

చిత్తూరులో బియ్యానికి అగచాట్లు

శ్రీ కె. సభా

పక్షంరోజులనుండీ చిత్తూరులో బియ్యం సరఫరా సమస్యఅత్యంత క్లిష్టంగా తయారైనట్లు వ్యక్తమవుతున్నది. ప్రజల్లో అసంతృప్తి, ఉద్యోగులలో విరుత్సాహము, ప్రతిపక్షాల విమర్శలు ఈ సమస్యను మరింత క్లిష్టంగా రూపొందించడంకి ఉపయోగపడుతున్నది.

బియ్యం వాడకం పెచ్చిన మాట నిజమైనా ఈ సమస్య ఇంత భయంకర రూపం దాల్చవలసిన అవసరం లేదు. తొందరపాటు ఆతురత ఆవేశాలతో దిక్కు తెలియని స్థితిలో ప్రజలు నిత్యావసరాలవుతున్నారు.

వారం రోజులనుండి చిత్తూరు టౌన్ పరిస్థితి అందోళన కరంగా కనిపిస్తున్నది. కారణాలు మాత్రం అనూహ్యమనక తప్పదు. ఈ రోజుల్లో ఉన్న బియ్యం ఏమైనట్టు? ఎక్కడక్కడ బియ్యం ఉన్నదో తెలియివారెవరు? కని బియ్యం ఉన్న చోటనే ఉండగా లేని చోట తవిలిలు జరుగుతున్నట్లు ప్రజలు అనుకొంటున్నారు.

కొన్ని కుటుంబాలు బియ్యం దొరక్క హోటళ్లలో తెచ్చుకొని తింటున్నారు. హోటళ్లలో సహితం కొన్ని చోట్ల భోజనాలు పెట్టడం మాను కొంటున్నారు. వేకువన వాలుగు గంటలనుండి బియ్యానికి క్యూలో నిలబడుతున్నారు. ఆ కొట్టు ఏ ఎనిమిదింటికో తెరుచుగా చివరి మనిషిదాకా ఆ బియ్యం అందడం లేదు. ఈ క్యూలో గర్భిణీ స్త్రీలు పిల్లలు వృద్ధులూ నిలబడడం వారికు విదారకంగా ఉంది. బియ్యం ఇచ్చేవారెవరో తెలియదు. ఆ ఇచ్చేవారు ఇంటెక్కి కిలోలతో అరంభించి చివరికి ఒక కిలో ఇచ్చి అక్కడికే ఆయిపోయిందన్నారు. కూలి మనుష్యులనుసరిపోక క్యూలో బియ్యం తెచ్చి అమ్ముకొనే చిన్న చిన్న ముఠాలు కొన్ని తయారైనవి. ఈరోజుల్లో ఈ సమస్యను ఎదుర్కోవడంలో స్థానిక నాయకులు కొందరు బాగా కృషి చేస్తున్నామాట కూడా నిజమే. వారిలో ఛీ యిన్.సి. వెంకటరాయనాయుడు గారు విస్తృతమైన కృషి చేస్తున్నారు. అయినా ఆందోళన తగ్గడం లేదు.

పుడ్ గ్రెయిన్స్‌గోదాములోకి చూపి అప్పు పెట్టుకొన్నవారున్నారు. అలాంటి స్టాకునంతా విడుదల చేస్తే, ఈ ఆందోళన అగ్గవచ్చు.

ఈరోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకొక స్టోరు ఉన్నది. అందులో కేంద్ర ప్రభుత్వోద్యగులకు బియ్యం ఇవ్వక పోవడం చాల విచారకరంగా ఉన్నది. పోస్టల్ సిబ్బంది, తదితర కేంద్రోద్యగులు పడుతున్న ఇబ్బంది నర్మనాతీతం. ఉపాధ్యాయులు గతి అయోమయంగా ఉన్నది.

కట్టా ప్రభుత్వ వర్గాలే బాధ పడుతున్నప్పుడు మిగిలిన ప్రజలేం కావాలి అన్నదే ఆలోచనీయాంశం

చక్కెర కార్డులున్న వారికి మాత్రం బియ్యం ఇచ్చే పద్ధతి మొదలు పెట్టారు. అది లేని కుటుంబాలేం కావాలి? చక్కెర వాడని శ్రామికుల కుటుంబాల విషయం ఆలోచనీయం కాదా?

ఒరిసా మన రాష్ట్రంలోని అన్ని జిల్లాల పరిస్థితి ఇలాగే ఉన్నదా? పక్కనుండి పట్టణాలకు బియ్యం కోసం పోలడడం పెద్ద విచిత్రంగా ఉన్నది. ఏ పట్టణానికైనా పరేవార్డ్ కొక బియ్యపుపొలు తెరిస్తేనుంచి. ఇలాగే రివెన్యూ గ్రామానికొకటి చొప్పున తెరిచే పద్ధతిని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి.

రాష్ట్రంలో బియ్యం కొరతగా ఉన్నప్పుడు పొరుగు రాష్ట్రములకు పంపడం సమర్థనీయం కాదు. పంపినా ఆ రాష్ట్రాలనుండి మరికైనా ఆహార సామగ్రి దిగుమతిచేసుకోక తప్పదు.

జిల్లా ఉద్యోగులు ప్రతి క్షణం రాష్ట్ర కేంద్రంనుండి ఆర్డర్లకోసం ఎదురు చూడకుండా స్థానికంగా తాత్కాలికంగా కొన్ని ఏర్పాట్లను చెయ్యడం మంచిది.

చిత్తూరులో కుంది పప్పు: శీరు 2—50 పప్పు శనగ పప్పు 2—25 అమ్ముతున్నారు. మూటలు మిరపకాయలు దవియాలు అన్నీ ఆయా షాపులవారు తోచిన విధంగా పెంచి వేశారు. వారు చెప్పినదే ధర. అంతకంటే తక్కువకు దొరకదు.

ఎక్కడో ఒక విపరీతమైన దుష్టశక్తి పని చేస్తున్నది. అధిక లాభాలు ఆశించేవియామని నోటి మాటలతో చెబితే పనేమాట లేదు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం జరిగినప్పుడు ఆ నెనుక రాయల సీమ కరువు వచ్చినప్పుడు దో ఒక పుచ్చు రకం బియ్యమో, మొక్కజొన్నలో, జొన్నలో ఖచ్చితంగా దొరికేవి. ఆ కార్డుకు విలువ ఉండేది ఎట్టి పరిస్థితుల్లో నైనా రేషన్ కార్డు చూపిస్తుడు వారం సామగ్రి ఒక్కసారిగా కొన్ని సందర్భములలో రెండు వారాల సామగ్రి ఒక్కసారిగా దొరికేవి. ఈ నాడా పరిస్థితి లేదు..

కూలివాడు, ఉద్యోగి, వ్యాపారి అందరూ వేకువన వాలుగు గంటలకు క్యూలో నిలబడి మధ్యాహ్నం రెండు గంటలకు వస్తే వారి పనేం కావాలి? అలా నిలబడే శరీరం బలం అందరికీ ఉన్నదా? ఉన్నప్పటికీ చేస్తున్న దిన కృత్యాలు మానుకోవడం సాధ్యమా? ఈ పరిస్థితి ఈరోజుల్లో వారం పది రోజులనుండి సాగుతున్నా ఇంత వరకూ ఏదో ఒక ఏర్పాటు చేశామని కాని, చేస్తున్నామని కాని చెప్పేవారు లేక పోవడం ఆశ్చర్యం కాదా?

తప్పెవరిది అన్నది ప్రశ్నే కాదు. ఈ సమస్యను పరిష్కరించడం ఎట్లా అన్నదే ఆలోచన.

చిత్తూరు జిల్లాలో బియ్యం స్టాకు కొంత ఉన్నదనే ప్రజలు అంటున్నారు. కంగుండి కుప్పంలో ఎక్కువ ఉన్నట్లు కొందరి వాదం. ఇట్లా ఆహార సామగ్రి అక్కడక్కడా బాగా ఉన్నదని అంటారే కాని పేరూ, వూర్లూ ఎవ్వరూ చెప్పరు. చెప్పడానికెవరూ ముందుకు రారు.

ఈ విషమ పరిస్థితి నుండి తట్టుకోవడానికి ప్రజల్లో సహితం కొంత సహనం కావాలి. ప్రతి పక్షాలు కూడా ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయం అనుకోక ఆహార పరిస్థితిని చక్కబెట్టుకోవడానికి ప్రభుత్వంతో సహకరించడం న్యాయం.

గోధుమ వాడకాన్ని ప్రజలు బాగానే అలవాటు చేసుకొంటున్నారు. గోధుమల దిగుమతి ఎక్కువైనప్పుడు బియ్యానికున్న డిమాండు కొద్దిగానైనా తగ్గిపోగలదు.

రాయలసీమ కరువురోజుల్లో బియ్యంతో పాటు రాగులు, జొన్నలు (ఎర్రజొన్నలు) వైనాదా గోధుమలు ఇస్తూ వచ్చారు. ఈ ధాన్యాలవల్ల బియ్యం డిమాండు అంతగా కన్పించేది కాదు. అలాంటి ధాన్యాలను సహితం సేకరించి సరఫరా చేయడానికి ప్రయత్నించడం మంచిది.

కొందరు వాదిస్తున్నట్లు ఆహార ధాన్యములు వ్యాపారం పట్ల ప్రభుత్వం అజమాయిషీని పూర్తిగా ఉప సంహరించుకొంటే ఈ పరిస్థితి చక్కబడగలదా అన్నది చర్చనీయాంశం. నిజాయితీ లోపించినప్పుడు ఏం చేసి ప్రయోజనం లేదు. సరుకును దాచడమనేది మహా పాపమని మానవత్వానికి విరుద్ధమని పుణ పాపమని మానవత్వానికి విరుద్ధమని పుణ సమాజం గుర్తించడం లేదు. ఏదో విధంగా అధిక లాభాలను సంపాదించడమే ధ్యేయంగా ఉంచుకొన్నందున ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలకు ప్రతీకార చర్యలు కన్పిస్తున్నవని కాని సహకారం కన్పించడం లేదు.

ఒకరిద్దరు వర్తకులిట్ల ఎక్కువ ధరలకు సరుకులిట్ల అమ్మినారనే కారణంగా నిర్బంధించగానే అహంభావంగా బియ్యం కరువు ఏర్పడింది. కాస్త జాగ్రత్తగా ఆలోచిస్తే ఈ పరిస్థితికి కారణం ఈ ఒకటి రెండు అరెస్టులేనని కొందరు ప్రజలు భావించడం అట్లా ప్రచారం చెయ్యడం కూడా జరుగుతున్నది. వారంలోబలకు మునుపు రూపాయకు ఇన్నా సామగ్రి ధర రెండు రూపాయలకెందుకు పెరిగిపోయిందో తెలియదు.

రూపాయకు బిల్లు ఇచ్చి రూపాయన్నర పుచ్చుకొనే సాంప్రదాయం కొత్తగా వచ్చి పడినది. అలా లేకుంటే అసలు సరుకే లేదంటారు. సత్య హరిశ్చంద్రుడైనా నేడు అబద్ధమాడితేనేగాని పొట్ట గడిచే స్థితిలో లేదు. అబద్ధం చెప్పనివాడైనా చెప్పక తప్పదు. వ్రాయని వాడైనా వ్రాయకతప్పదు. రూపాయన్నర పైకం చెల్లించి రూపాయకే బిల్లు కొనే స్థితి ఎంత హేయమైనది.!

ఆహార సామగ్రి ప్రజలందరికీ అందుబాటులో నుంచడానికి ప్రభుత్వంతో పాటు వ్యాపారులు ఉద్యోగులు ప్రజలు సహకరించడం నిజాయితీకి గీటు రాయి కాని పరిస్థితిలోకి అధ్వాన్నం చేసి తద్వారా ఏదో సంపాదించుకోవాలనుకోవడం మంచిది కాదు. బియ్యం దొరక్క వీధిలో నిలబడి అసొరించే పేదవాడు చచ్చి మట్టిదొస్తే బియ్యాన్ని చికట్లో దాచిపెట్టి ఎక్కువ లాభం కోసం దొడ్డిదైపున తలుపులు తీసి వర్తకుడు సహితం చచ్చి మట్టిలో కలిసిపోతాడు.

ఉచితంగా గరిసెలాది ధాన్యాలతో అప్పు పత్రాలు పెట్టిన ఈ దేశంలో విదేశాలు ఉచితంగా పంచమని ఇచ్చిన పాలపొడిని గోధుమపిండి సహితం బ్లాక్ మార్కెట్టులో అమ్ముకొనే పాషండులుండడం ఎంత దౌర్భాగ్యం! ఆహార సామగ్రిని అధిక లాభాల కోసం దాచిపెట్టడం ఎంత పాపం! ఆలోచించాలి.

త్రివేండ్రంలో కుంభవృష్టి: 6 గురి మరణం: రు 7 లక్షల నష్టం

5 వేల మంది నిరాశ్రయులు: పల్లపు ప్రాంతాల ముంపు: బాధితులకు తక్షణ సహాయం ప్రారంభం

త్రివేండ్రం, అక్టోబరు 19: గత రాత్రి నగరంలో అకస్మాత్తుగా కుంభవృష్టి కురిసింది. నలుగురు ప్రవాహంలో కొట్టుకుపోయి మరణించారు. మరో ఇద్దరు స్త్రీలు ఇల్లుకూలి చనిపోయారు. మూడు వేల పాకలు, గుడిసెలు నష్టమయాయి. దాదాపు 5 వేల మంది నిరాశ్రయులైనారు. ఒక చంటిబిడ్డకూడా కొట్టుకుపోయినట్లు ధృవపడని వార్త తెలుస్తున్నది. మొత్తం ఆస్తినష్టం రు 7 లక్షలని అంచనా వేశారు.

గతరాత్రి 10-30 నుంచి ఈ ఉదయం 8-30 వరకు సుమారు 16 అం. వర్షం కురిసింది. గత 56 సంవత్సరాలలో ఇంతటి భారీవర్షం పడలేదు. దాదాపుగరంలో మూడవంతు ప్రాంతంలో నీరు బాగా లోతుగా 5 అడుగులవరకు నిలిచింది. చిన్నచిన్న కాల్వలు పొంగి ప్రవహించాయి. వర్షపునీరు పాలాల మీదుగా, రోడ్లమీదుగా శరవేగంతో ప్రవహిస్తూ నగరంలోని పల్లపు ప్రాంతాలలోని ఇండ్లలో జొరబడే సమయానికి అంతా గాఢనిద్రలో వున్నారు. వెంటనే వారుకేవి ప్రాణరక్షణకు పరుగులెత్తారు. చాలామంది ఇండ్లలోనే చిక్కుపడిపోయారు.

సహాయ కార్యక్రమాలలో నిమగ్నులై ప్రవాహవేగానికి కొట్టుకుపోయి ప్రాణాలు పోగొట్టుకున్న నలుగురు యువకుల మృతదేహాలు ఊరిబయట పొలాలలో తేలాయి.

సుమారు వేయిమంది పోలీసులు కలిసి 5 వేల మంది జనాన్ని కాపాడారు. పాఠశాలల్లో ఏర్పాటుచేసిన 15 సహాయ కేంద్రాలలో 3 వేల మందికి ఆశ్రయం కల్పించబడింది. ఉచితంగా బియ్యం వస్త్రాలు చేయబడింది. సాయంత్రం వాలుగులోగా నగరంలోని నీరంతా సముద్రంలోకి లాగించివేయబడింది. బస్సులు, రైళ్లు, రాజపాకలు వేటి ఉదయం ఆపివేశారు. మధ్యాహ్నం నుంచి తిరిగి ప్రారంభమైనవి.

గవర్నరు శ్రీ వి. వి. గిరి జిల్లా అధికారులతో కలసి వెళ్లి దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించారు. సహాయ కార్యక్రమాలు గురించి వారితో చర్చించారు. ఇకముందు ఇట్టి ప్రమాదాలను తగు విధంగా ఎదుర్కొనే ఏర్పాట్లను ప్రభుత్వం చేయగలదని శ్రీ గిరి హామీఇచ్చారు. ప్రభుత్వాధికారులకు తగు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు.

నగరంలో పెక్కుచోట్ల అరటిచెట్లు, కొబ్బరిచెట్లు, వేళ్లతోసహా కూలిపోయాయి. కొల్లూరు వంతెన కూలిపోయింది. మోడల్ స్కూలు భవనం గోడ ఒక వైపున పడిపోవడం ప్రారంభించింది. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా రు 50 వంతున అధికారులు మంజూరు చేశారు.

గుంటూరు ఏ. ఐ. సి. సి.లో చైనా అణుబాంబుపై చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 17: వామపక్షం, జనజల్ గ్రూప్—వ్యవహరించ బడుతున్న కాంగ్రెస్ సామ్యవాదవర్గం సంచాలకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా నాయకత్వంలోని కాంగ్రెస్ సభ్యులు, చైనా విన్న అణుబాంబును ప్రేల్చటాన్నిగురించి బహిరంగంగా విమర్శించారు. నవంబర్ 7 నుంచి 9 వరకు గుంటూరులో జరుగనున్న అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో యీ విషయాన్ని చర్చించేందుకు యీ వర్గం, బహు క్లిష్టమైన ఒక తీర్మానాన్ని సమర్పించింది.

చైనానుంచి కొత్తగా ఉత్పన్నమైన ఖూ ప్రమాదం పూర్తి పరిణామాలను పరిశీలించి అఖిలభారత కాంగ్రెస్ సంఘానికి సిఫార్సులు చేయటానికి, కాంగ్రెస్ అధ్యక్షుడు నిపుణులతోసహా కొందరు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలని తీర్మానం కోరుతున్నది.

వామ వర్గానికి చెందిన అఖిలభారత కాంగ్రెస్ సభ్యులు కాశ్మీర్ పై రెండు తీర్మానాలు సమర్పించారు.

ఈ వామవర్గ సభ్యులు ఏ. ఐ. సి. సి. కి ఒకరోజు ముందుగా అక్టోబరు 6 వ గుంటూరులో సమావేశ మవుతున్నారు.

కార్మికుల బర్తరఫు

ఢక్కా, అక్టోబరు 18: టంగి ప్రాంతంలోని నాల్గు నూలు మిల్లుల్లో 6 వేల మంది పనివారిని యజమానులు బర్తరఫు చేశారు. ఆ మిల్లుల్లో సమ్మె జరుగుతోంది.

ఇది ఇట్లా వుండగా నారమిల్లులో సమ్మె ఇప్పటికి 7 రోజులుగా సాగుతోంది.

ఖుల్నా ప్రాంతంలో పోలీసులకు, కార్మికులకు జరిగిన సంఘర్షణలలోను, పోలీసు కాల్పులలోను చాలామంది మరణించినట్లు తెలుస్తున్నది.

పాక్-భారత్ సమిష్టి రక్షణ

మిస్ జిన్నా విమర్శ

ఢక్కా, అక్టోబరు 18: పాక్-భారత సమిష్టి రక్షణకు సంబంధించిన ప్రతిపాదనలను మిస్ ఫాతిమా జిన్నా నేడు విమర్శించారు.

పాకిస్తాన్‌లో సైనిక శాసనాన్ని అమలు జరిపిన సంవత్సరంలోగానే శ్రీ అయూబ్‌ఖాన్ ఎటువంటి సూచన చేసినందుకు మిస్ జిన్నా ఆయనను గట్టిగా దుయ్యబట్టారు.

"భారతదేశం ఈ ఏర్పాటుకు అంగీకరించలేదు. అందుకు ఆదేశానికి వందనమస్కారాలు. ఆ ప్రమాదంనుంచి కాస్తలో అంతా తప్పించుకోగల్గాము" అన్నారు.

పాకిస్తాన్‌లో సైనిక శాసనాన్ని అమలు జరిపిన సంవత్సరంలోనే దేశంయొక్క సర్వాధికారాలను శ్రీ అయూబ్ బేరంపెట్టడానికి న్యూఢిల్లీకి వెళ్లారు అనికూడా మిస్‌జిన్నా అన్నారు.

మలేషియాతో మంతనాలు

ఇండోనీషియా సూచన

కౌలాలంపూర్, అక్టోబరు 18: మలేషియాతో రహస్యంగా మంతనాలు జరపడానికి ఇండోనీషియా సంసిద్ధతను చూపడమేగాక, అందు కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు గూడా తెలియవస్తున్నది.

ఆటువంటి సూచనలు జకార్తానుంచి ఒకటి రెండు వారాలుగా వస్తూ వుండినట్లు అభిజ్ఞులైన పరిశీలకులు పేర్కొంటున్నారు.

అయితే జకార్తా మాత్రం ఈ వార్తలను ఖండిస్తున్నది.

అమెరికాపై ఉత్తర వియత్నాం ఆరోపణ

సైగాన్, అక్టోబరు 18: లావోస్‌లోను, దక్షిణ వియత్నాంలోను వున్న అమెరికా విమానాలు ఉత్తరవియత్నాంలోని నిస్సైనిక ప్రాంతంపై ఎగరడమే గాక, అక్కడ బాంబులు వేసినట్లు ఉత్తర వియత్నాం ఒక ఆరోపణ చేసింది.

ఈ దాడి శుక్రవారంనాడు, శనివారంనాడు గూడా జరిగినట్లు హోనాయ్ రేడియో ప్రకటించింది.

మహారాష్ట్ర గవర్నర్

న్యూఢిల్లీ, అక్టోబరు 19: మద్రాస్ శాసనసభ్యత్వ అధ్యక్షులుగా నియమింపబడిన శ్రీ పి. వి. చెరియన్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ స్థానే మహారాష్ట్ర గవర్నర్‌గా నియమింపబడవచ్చునని తెలుస్తున్నది.

దినఫలం

20-10-1964 మంగళవారం

[శక సం॥ 1886 ఆశ్వినమాసం 28]

మేషం:

(అశ్వి, భర, కృ 1 పా)

ఈ దినం కూడా బాగా ఉండదు. అదనంగా వ్యయం చెయడంవలన ఆర్థికంగా ఇబ్బంది రావచ్చును. కుటుంబ కార్యక్రమాలకు అలంకాలు వస్తాయి. భరణి నక్షత్ర జాతకులకు కొంచెం బాగా ఉంటుంది.

వృషభం:

(కృ 2,3,4 పా, రోహి, మృ 1, 2పా)

ఈ దినం బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో పనులు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలుకూడా కొంత వరకు లాభించగల సూచనలు ఉన్నాయి. కృత్తిక నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మిథునం:

(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3పా)

ఈ దినం బాగానే ఉంటుంది. అధికారుల వలన జరుగవలసిన పనులు సులువుగా నెరవేరుతాయి. సాహిత్య కళ రంగంలో ఖ్యాతి లభిస్తుంది. మృగశిరానక్షత్ర జాతకులకు అంతా బాగా ఉండక పోవచ్చును.

కర్కాటకం:

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

ఈ దినం బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో నూతనవకాశాలు లభించవచ్చును. ప్రయాణాలోచనలు చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆశ్లేష నక్షత్రజాతకులకు బాగా ఉండకపోవచ్చును.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుంది. ధని ఆశించడానికి అవకాశం లేదు. వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలుగుతుంది. నూతన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. పుబ్బా నక్షత్ర జాతకులకు కొంచెం బాగా ఉంటుంది.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఈ దినం విన్నటకంటే బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగాఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు చురుకుగా నెరవేరుతాయి. ఉత్తరా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

తుల:

(చిత్త 3,4పా, స్వాతి, విశా 1,2,3పా)

ఈ దినంకూడా బాగా ఉండదు. మొగమాటాలకు లొంగి పోవడంవలన చేజిక్కిన అవకాశాలను కోల్పోవచ్చును. సాంఘిక కార్యక్రమాలుకూడా బాగాఉండవు. విశాఖానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం:

(విశా 4 పా, అనూ, జ్యే)

ఈ దినం బాగా ఉంటుంది. వృత్తిలో మూతనవకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలుకూడా ఫలించగల సూచనలు ఉన్నాయి. జ్యేష్టానక్షత్ర జాతకులకు అంతబాగా ఉండకపోవచ్చును.

ధనుస్సు:

(మూల, పూ షా, ఉషా 1 పా)

ఈ దినం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో పనులు చురుకుగా సాగి ఆదాయం పెరగడానికి అవకాశం ఉంది. బంధుమిత్రవహారాల్లో విజయాన్ని సాధిస్తారు. ఉత్తరాషాఢా నక్షత్రజాతకులకు మాత్రం బాగా ఉండదు.

మకరం:

(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

ఈ దినం సామాన్యంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో గౌరవం లభిస్తుంది. స్నేహితులు సహకరిస్తారు. శ్రవణ నక్షత్ర జాతకులకు బాగా ఉంటుంది.

కుంభం:

(ధని 3, 4 పా, శత, పూభా 1, 2, 3 పా)

ఈ దినం బాగా ఉంటుంది. తలపెట్టిన పనులు కొంచెం శ్రమమీద నెరవేరుతాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. శతభిష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటె బాగుంటుంది.

మీనం:

(పూభా 4 పా, ఉభా, రేవ)

ఈ దినం బాగానే ఉంటుంది. వృత్తి వ్యాపారాలు ఒడుదుడుకులు లేకుండా జరిగిపోతాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. రేవతి నక్షత్రజాతకులకు మాత్రం అంత బాగా ఉండక పోవచ్చును.

-మహేష్]

లేఖలు

విజయనగరానికి ప్రత్యేక జిల్లా ఆవశ్యకత

ఆర్యా 'ఆంధ్ర పత్రిక' 10—10—64 లేదీ సంచిక లేఖలు అను శీర్షికలో సమాచార పౌర సంబంధాలశాఖ డైరెక్టరు కార్యాలయం తెలుగు ఎడిటరు కంపగంతల లక్ష్మణ శాస్త్రిగారి ప్రకటన చాల ఆందోళన కలిగించింది. విజయనగరానికి ప్రత్యేకజిల్లా ఏర్పరచాలని, చిరకాలంనుంచి ఈ ప్రాంత వాయకుల ఆందోళన, ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఎందుకూ పనికిరాకుండా పోయింది. మొన్నటి జూలైనెల 30 వ తేదిన మన

కొల్లేటిముంపు నివారణ పథకాన్ని వెంటనే చేబట్టాలి

రాష్ట్రప్రభుత్వానికి కేంద్రం సహాయం పడాలని శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 19: కొల్లేటి ముంపు నివారణ పథకం అమలును వెంటనే చేబట్టాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నొక్కి వక్కాణించారు.

కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాలలో ఏటేటా సంభవించే వరదలు, తత్ఫలితంగా పంట నష్టాన్ని ఆస్తి నష్టాలను నివారించేందుకుగా వరద నిరోధక పథకాలను అమలుజరపడంలో రాష్ట్రప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వము సహాయపడాలని అయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయం విషయంలో రాష్ట్ర ప్రతినిధిగా తాను అర్థింపజేసేలా కృషిచేస్తానని అయన హామీ ఇచ్చారు.

కృష్ణా పశ్చిమ గోదావరిజిల్లాలలో వరదలకు గురైన ప్రాంతాలలో పర్యటించిన శ్రీ సంజీవయ్య గత శనివారం ఇక్కడికి వచ్చారు.

కొల్లేటి ముంపు నివారణ పథకం అంచేబుజమేరు, తమ్మిలేరు, ఎర్రకాలువలపై రిజర్వాయర్‌లో నిర్మించటం, ఉప్పుటేరును వెడల్పుచేసి, పంరిటింకరులంగా తాడేపల్లి తక్కెళ్లగా ప్రవహించేట్లు చేయటం. 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య ఇంకా ఇలా అన్నారు:

"వరద బాధితులకు వెంటనే సహాయపడటంలోను, వారికి పునరావాసం కల్పించడంలోను రాష్ట్రప్రభుత్వం సాధ్యమైనంతా చేసింది. శాశ్వతంగా వరదల నిరోధించేందుకు ఉద్దేశించిన పథకాలను రాష్ట్రప్రభుత్వము ఒక్కటే అమలు జరుపలేదు. కొల్లేటి ముంపు నివారణ పథకము అమలును వెంటనే చేబట్టాలి. ఈ పథకం అమలుకు ఏకతవారిగా పూర్తిచేసుకోవచ్చు.

ఇప్పటికే వేలాది ఎకరాలలోని పరిపైరు 6 అడుగుల లోతు నీళ్లలో మునిగివున్నది. నేటికే పలు గ్రామాలు బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా ఉన్నవి. చాలా గ్రామాలలో బియ్యం నిల్వలేవు. ఆ గ్రామాలలో బియ్యం కొలతను నివారించేందుకు వెంటనే తగినంతగా బియ్యం సరఫరాచేయాలి. వరద ప్రాంతాలలో అంటువ్యాధుల నివారణకు వెంటనే చర్యలుకూడా తీసుకోవాలి.

వరద నివారణకు, అధికోత్పత్తి సాధనకు అనువైన పథకాలను రూపొందించాలి. ఉప్పుటేరులో నీటిమట్టము (సముద్రమట్టం నుంచి) 9.3 అడుగులు. గత 50 ఏండ్లలో ఉప్పుటేరు నీటిమట్టము ఇంతగా పెరగలేదు. ఈ వరకే మంజూరుచేయబడిన ఉప్పుటేరు పథకం అమలును వెంటనే చేబట్టాలి. తమ్మిలేరు ఎర్రకాలువ పథకాలను మంజూరుచేస్తే పశ్చిమ గోదావరిజిల్లాలలో వేలాది ఎకరాల పరిపైరును రక్షించవచ్చు.

ప్రజల కష్టాలను తొలగించేందుకు మాత్రమేకాకుండా, ఆహారధాన్యాల విషయంలో స్వయంపోషకత్వాన్ని సాధించేందుకుకూడా నీటావచ్చే ఈ వరదలను శాశ్వత ప్రాతిపదికపై నివారించవలసిన ఉన్నది.

బియ్యానికి పాకిస్తాన్‌పై భారత్ ఆధారపడటము శోచనీయము.

రైతులకు విజ్ఞప్తి

ఇక్కడికి 50 మైళ్లలోని కైకలూరులో రైతులు సమక్షంలో మాట్లాడుతూ, అధిక ఆహారోత్పత్తి లక్ష్య సాధనకు రైతులు కృషి చేయాలని శ్రీ సంజీవయ్య విజ్ఞప్తిచేశారు. అయన ఇంకా ఇలా అన్నారు: "4వ ప్రణాళికలో అధికాహారోత్పత్తికి - అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడినది. 4వ ప్రణాళికాంతానికి 1200 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సంపాదించాలని భారతప్రభుత్వం నిశ్చయించింది. జనాభా పెరుగుదలను మనసులో ఉంచుకొని ఈ లక్ష్యాన్ని నిర్ణయించడమైనది. ప్రస్తుతము దేశంలో 800 లక్షల ఆహారధాన్యాలను ఉత్పత్తిచేస్తున్నాము. 1000 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉన్నకవసరము. గనుక 4వ ప్రణాళికలో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని పాటించేందుకు రైతులు కృషిచెయాలని విజ్ఞప్తిచేస్తున్నారు. ఈ మాసంలో అమెరికాసుండి 7 లక్షల టన్నుల గోధుమలు దిగుమతి చేసుకోవడమవుతుంది. దాంతో కొంతవరకు ఇప్పుడున్న కొరత తీరుతుందనుకుంటాను".

శాసనసభ్యుడు శ్రీ కమ్మిల అప్పారావు, జిల్లాలో వరదలవల్ల ఏర్పడిన పరిస్థితిని వివరించారు.

పర్యటనలో శ్రీ సంజీవయ్య వెంట శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, మూర్తిరాజు, మాగంటి బాబునీడు, నండూరి కృష్ణారావు, పిన్నమనేని, పీవీజీ రాజు, వెంకటనారాయణ, శ్రీమతి విమలాదేవి, కలెక్టర్లు ఉన్నారు.

శ్రీ సంజీవయ్య అధికారికంగా ఈ ప్రాంతంలో పర్యటించడం ఇదే ప్రథమం.

శ్రీ సంజీవయ్యకు రైల్వే స్టేషనులో పరిషత్ చైర్మన్, శ్రీయుతులు చలపతిరావు, కాకాని వెంకటరత్నం, సి.హెచ్. బ్రహ్మానందం, ముప్పనేని వెంకటరామయ్య, తదితర అధికారులు ఘన స్వాగతం చెప్పారు. స్థానికులు పాలమందికి ఆటుగుడు పూలమాలలు వేశారు. శ్రీ అనుమోలు సీతారామరావు అడుగడుగునకు అల్పాహారమిచ్చారు. చినగంజాం కొలనులో శ్రీ సంజీవయ్య, శ్రీ మూర్తిరాజుతో కలిసి భోంచేశారు.

మంత్రుల పర్యటనకు సందర్భంగా పోలీసు బందోబస్తు ఆటోలు ఏర్పాటుచేయడంవల్ల శ్రీ సంజీవయ్య అను వ్యవహరించారు. వెళ్లిపోయారు. వ్యక్తిగా బయలుదేరుతూ విలాసంచేయడము నాలాలోకాదు, పోలీసు బందోబస్తులాంటి ఏర్పాట్లు తొలగించాలన్నారు.

శ్రీ మూర్తిరాజు శ్రీ సంజీవయ్యకోసం ప్రైవేటుగా బాడుగకు తీసుకున్న లాంచీలో ఒక పోలీసు అధికారి వెళ్లనందున, కైకలూరునుండి గన్నవరం కొలనుకు ఉప్పు తేలుమీద నేలపైన శ్రీ సంజీవయ్య చుట్టు దారిన వెళ్లవలసివచ్చింది.

గుడివాడనుండి 'ఆంధ్రపత్రిక' విలేఖరితో ఇలా వ్యాఖ్యానించారు: "కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఇక్కడకు రాగానే వారికి అతిథి గృహంవద్ద పెద్దలు కంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కటూరి సత్యనారాయణగారు, శ్రీ కె.నాగబాబయ్య, శ్రీ బి.కృష్ణారావు తదితరు ప్రముఖులు స్వాగతం నిచ్చారు.

బియ్యం మిల్లులలోని బియ్యం నిల్వలకు "సీలు" వేయబడినవి. మూడు రోజుల క్రితం విధించిన ధరలకు బియ్యం అమ్మకపెట్టినదని, శ్రీ కొమ్మనాగారాయణరావు, తదితరులు మంత్రికి విన్నవించుకున్నారు. పట్టణ ప్రజలకు కంట్రోలు ధరలకు బియ్యం సరఫరాచేయాలని అయన అభ్యర్థించారు. నగరానికి వారు మంత్రి విజ్ఞప్తిచేశారు. సందర్భం పరిస్థితికూడా సంతృప్తికరంగా లేదని విన్నవించారు.

వరద బీభత్సం: ముఖ్యమంత్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కొంతమంది కలెక్టర్లకు వ్యాయసూత్రాలయందు మమకారము ఎక్కువవుతున్నట్లు కనపడుతూంది. అటువంటి యిబ్బందులు లేకపోవుంటే వాటిని పట్టుప్రకారమే అధిగమించటానికి వారు సమర్థులై వుండాలి. ప్రజల కష్టాలను తీర్చాలి. అంతేకాని తమ ఆశక్తతను దాచుకోటానికి చట్ట సంబంధమైన ఆటంకాలను అధికంగా సృష్టించకూడదు.

ఆహారసమస్య ఏర్పడిందంటే అది బియ్యం లేక ఏర్పడలేదు. ధరలు ఎక్కువ కావటంవల్ల ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో అనుభవం యీ విధంగానే వుంది. ఆహార మండలంలో ప్రతి ఒక్క రాష్ట్రము క్రమవర్ధతిలో పనిచేయ కలిగినప్పుడే ఆహారమండలపు పేర్పాటు మమ్మగా పనిచేస్తుంది. కొన్ని రాష్ట్రాలు తెలిసిగాని, తెలియకగాని, సరిగ్గా పనిచేయలేక పోతున్నాయి. అందువల్ల కేరళ వర్తకులు వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో బియ్యానికి ఎక్కువ ధర యిస్తామనడం, దానితో యిక్కడ ధర పెరగడం జరుగుతూంది.

ప్రతిరాష్ట్రాన్ని ఒక మండలంగా ఏర్పాటుచేసి మిగులుధాన్యాన్ని ప్రభుత్వస్థాయిలో ఎగుమతికి పనికివచ్చేట్లయితే కనీసంలో ఆంధ్రప్రదేశ్‌లో వైనా ఆహార వ్యవహారంలో ఎటువంటి కష్టమూ లేకుండాపోతుంది.

కలెక్టర్లు తమతమజిల్లాలలోపరిస్థితిపట్ల పుందో ఆకళింపు చేసుకోవాలి. డిశంబర్‌వరకు స్వల్పకాలికచర్యలను రూపొందించుకోవాలి. ఆ తరువాత దీర్ఘకాలికమైన చర్యలను గురించి ఆలోచన చేసుకోవచ్చు. ఆహారవ్యవహారానికి సంబంధించి స్వల్పకాలికపద్ధతులను అనుసరిస్తున్నందువల్ల అవసరమైన ఈ సంకటం ఏర్పడినట్లు తోస్తున్నది: నెల, సంవత్సరం ఇట్లా అల్పకాలికంగాకాక ఆహార విధానము ఎప్పుడూ దీర్ఘకాలమ పీడ—కనీసం 5 సంవత్సరాల ప్రతిపదికను రూపొందించడం బాగుంటుంది.

ప్రణాళికలో వచ్చే తబ్బీళ్ల పరిష్కారానికి కార్యసంఘం

ఏర్పాటుకు రాష్ట్రప్రణాళికా సలహా సంఘం సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18: అయిదారుగురు సభ్యులతో చిన్న కార్యనిర్వాహక సంఘాన్ని ఏర్పాటుచేయాలని, వారు ప్రణాళికలోని తబ్బీళ్ళ పరిష్కారానికి కొండపిసినాల కొకి సారి మంత్రులు, అధికారులతో ఫలప్రదంగా చర్చలు జరుపవచ్చునని రాష్ట్రప్రణాళికా రచన సలహాసంఘం సూచించింది. ఈ సంఘం చిన్న సమావేశమై చతుర్థ ప్రణాళికి పరిమాణాన్ని గూర్చి, ఇతర విషయాలను గూర్చి చర్చించింది.

అధ్యక్షుల పిభాకు తరలను సుస్థిరం చేయుటకు అవసరమని సలహా సంఘం అభిప్రాయపడింది. ఈ దిశలో దేశ ఆర్థికవ్యవస్థ ప్రధాన్యత వత్తిడులకు గురికాకుండా నిరోధించటానికి ఆత్మగత శ్రద్ధవహించాలనికూడా సూచించింది.

ప్రణాళికను రూపొందించేటప్పుడు ప్రణాళికను సాధ్యంగా నిర్వహించటం, పోటాపోటీయటం, ప్రణాళిక అధ్యాయాలను సాధించటం ఎక్కువ ముఖ్యమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయాన్ని సంఘం మొత్తంమీద ఆమోదించింది.

చర్చలో శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వి. బి. రాజు, పి. తిమ్మారెడ్డి, జె. వి. నరసింగరావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వారు చతుర్థ ప్రణాళికలోనైనా కేంద్ర, రాయితీ రంగాలు సమోచిత ప్రాధాన్యతను నిర్వహించటం అవసరమని విషయాన్ని సలహాసంఘం దృష్టికితెచ్చారు. ప్రణాళికలో రాష్ట్రరంగం పాత్ర తగినంతగా ఉండటంలేదని ఈ విషయాన్ని జాతీయాభివృద్ధి సంఘం ముందుకు తెచ్చి ఉరాష్ట్రం అభివృద్ధి, ఇతర రాష్ట్రాల అభివృద్ధిలో కనబడుతున్న అసమానతను లోలగించాలని వారు ముఖ్యమంత్రికి విన్నవించారు.

పదిసం చతుర్థ ప్రణాళికలోనైనా పరిష్కారానికి చర్యలకు పెద్ద మొత్తం నిధులను కేటాయించాలని వారు కోరారు.

ఈ చర్చల పరంగా ప్రతిరాష్ట్రాలలోను ఒక ఆహారధాన్యం వ్యాపారపు కార్పొరేషను ఉండటం అవసరమని, కేంద్రలో ఉండే ఇటువంటి కార్పొరేషను పథకాలను సూత్రం నిర్ణయిస్తూ ఉండటం బాగుంటుందనే అంశం కూడా చర్చకు వచ్చింది.

చర్చను ముగింపుకుతెస్తూ ముఖ్యమంత్రి ప్రణాళిక రచనలో, నిర్వహణ పద్ధతులలో సన్నిహిత సంబంధాలు ఉనికిపెలా నిపి. కేంద్ర మంత్రిత్వశాఖలకు, రాష్ట్రప్రభుత్వాలకు మధ్య దశల్లో ఉన్న సహకారాలకు జాతీయాభివృద్ధి సంఘం తాలూకు స్థానాలు సంఘం బలపడి నిర్వహించాలని భావిస్తున్నామని చెప్పారు.



రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ ఈ 15 వ తేదీన సికింద్రాబాదులో సైనికసాంకేతికదళానికి పతాకం బహూకరిస్తున్నప్పటి చిత్రం. పదాతిబలసేనాని జనరల్ జె. ఎన్. చౌధురీనికూడా చిత్రంలో చూడవచ్చు.

రాజమండ్రిలో బియ్యం కటకటవుండబోదు

సబ్ కలెక్టరు శ్రీ వేణుగోపాల్ హామీ

రాజమండ్రి, అక్టోబర్ 17: రాజమండ్రి పట్టణానికి నెలకు 10500 బస్తాల బియ్యం కావలసివుంటుందని తమ అంచనాలనీ, అందులో బదవంతు సన్నబియ్యం కావాలని వర్తకులు చెప్పుతున్నారనీ, ఆవిధంగా రోజుకు 280 లేక 300 బస్తాల అక్కుళ్ళు అన్ని డిపోలలో దొరికే ఏర్పాటు చేస్తున్నందువల్ల ప్రజలకు ఎట్టి ఇబ్బంది ఉండబోదులని మధ్యాహ్నం 12 గంటలకు తమ ఆఫీసులో, తమదగ్గిర కలుసుకున్న పత్రికాప్రతినిధుల ప్రశ్నల కుత్తర మిస్తూ, రాజమండ్రి సబ్‌కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ హామీ ఇచ్చారు.

నగరంలో మిల్లులకు అనుసంధించబడిన బియ్యందుకాణాలు 49, వీటన్నిటికు చౌకబియ్యం అమ్మేవి 8 వున్నాయన్నారు. పై 49 దుకాణాలద్వారా అమ్మివేందుకుగాను ఈ రోజున 4400 బస్తాల అక్కుళ్ళు బియ్యం నిల్వలో వున్నాయనీ, ఇకపోతే 2500 బస్తా ఈ నెల 20 తేదీలోగా యిక్కడకు చేరే ఏర్పాటు చేశామనీ తెల్పారు. సన్నబియ్యం 600 బస్తాలు వున్నది.

ఇదిగాక ఇతర ప్రాంతాలకు కేటాయించిన సరుకులోనుంచి 2400బస్తాలు ఈ నగరంకు మార్పించి—అత్యవసరపరిస్థితులలోనికివ్వడానికుగాను ప్రత్యేకంగా నిల్వచేశామన్నారు.

మిల్లరు తమకు అనుబంధించబడిన దుకాణాలకు సరుకు సరిగా నిర్ణీత ధరకు డెలివరీ యివ్వని బాపతు సెప్టెంబరులోది 3000 బస్తాలలో నుంచి యివ్వడు తాము స్వయంగా కలుగజేస్తుమనీ యిప్పించామన్నారు. ఇదిగాక అక్టోబరు నెల సరుకు యింకా రావలసి వున్నదన్నారు. అందుచేత కొత్త ధాన్యం వచ్చే వరకూ రాజమండ్రి పట్టణానికి ఎట్టి బియ్యం కటకటా వుండబోదనీ, బాధ్యతగా నిశ్చితంగా ఎవరో పెట్టే పుకార్లు నమ్మి ప్రజలు ఆందోళనపడవలసిన అవసరం లేదని హెచ్చరిక చేశారు.

ఈ నెలాఖరుకు యీ నగర నిల్వ 9000 బస్తాకు తేగలమన్నారు. అదిగాక తాము స్వయంగా మిల్లర్లకు పనచెప్పి మరొక వేయి బస్తా అదనంగా సరఫరా చేయుట కొప్పించామన్నారు.

మిల్లర్లు అనుబంధదుకాణాల కిచ్చే సరఫరా విషయం తాము తటస్థపూర్వకంగా వారి పద్ధతులను పరిశీలించి పూర్తిచేస్తామన్నారు తాము రామచంద్రపురం తాలూకాలో సర్వేచేస్తూ వున్న సందర్భంలో తెల్లవారుజామున 3 గంటలకు పట్టుబడిన అక్రమ రవాణా బియ్యం 334బస్తాలు యీ నగరంలో విడుదల చేశామన్నారు. (స్వ. వి.)

గోధుమ - మైదా నిల్వల స్వాధీనం

రాజమండ్రి అసిస్టెంటుతాలూకా సప్లయి అధికారు శ్రీ మల్లంపల్లి శివప్రసాదరావు — లూ క్రింద నిలరించబడ్డ గోధుమ — మైదా నిల్వలు తమవద్ద వున్నాయని తెలుపకుండా వుంచిన సరుకును అయా వర్తకుల వద్దనుంచి స్వాధీనపరచుకున్నారు.

శ్రీ శీలంశెట్టి మునిలయ్య 90 కి. గ్రా. బస్తాలు 18, 65 కి. గ్రా. బస్తాలు 6 బ 1 కి 65 కి. గ్రా. గోధుమ రవ్వ 27 బస్తాలు.

శ్రీ కె. వీరరాఘవరెడ్డి 26 బస్తాల రవ్వ — 2 బస్తాల మైదా.

శ్రీ కె. వీ భద్రరావు 6 బస్తాల రవ్వ.

శ్రీ బి. వెంకటేశ్వర్లు 7 బస్తాల రవ్వ — 2 బస్తాల మైదా.

యీ సరుకును ప్రభుత్వ నిర్ణీతధరలకు ప్రజలకు క్రమంగా అమ్మేందుకు విడుదల చేస్తున్నామని సబ్‌కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ యీ ఉదయం మా ప్రతినిధికి చెప్పారు. (స్వ. వి.)

కైరో, బాగ్దాద్ రాజకీయ సమ్మేళనం

కైరో, అక్టోబర్ 17: సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఇరాక్‌ల రాజకీయ సమ్మేళనం వెంటనే ఏర్పాటు చేసేందుకు రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, ఇరాక్ అధ్యక్షులు అబుల్ సలాం అరేఫ్ నిర్ణయించారు. సమ్మేళనం ప్రధాన లక్ష్యాలివి:

(1) రెండు సంవత్సరాలలో రాజ్యాంగ సమ్మేళనం సాధించేందుకు కృషి.

(2) ఉభయ దేశాలలోని జాతీయ సోషలిస్టు యూనియన్‌పార్టీల సమ్మేళనము కృషి.

(3) ఆయుధదేశ సమతాయం సిద్ధాంతాలూ, అర్థికపరమైన స్థానింగ్ సంస్థలకు సంబంధించిన సమస్యలు సాయుధబలాలకైన శిక్షణ ప్రోటు సిద్ధించడం.

ఆహారోత్పత్తిని ఏటా 6 శాతం పెంచే లక్ష్యం

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 18: ఏటా ఉత్పత్తులో సుమారు 6 వంతుల పెరుగుదలను సాధించే లక్ష్యంతో ఆహార ధాన్య ప్రధాన పంటల వ్యాపారయిత ప్రాంతాలకు వ్యవసాయిక ప్రాధాన్యతను రాసాగించాలని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలకు సలహాయిచ్చింది.

ఈ కనీస లక్ష్యసాధనా తక్కువ అవ్యవస్థలను చేపట్టుకుంటే పనే పదేళ్లలో దేశంలోనే ఏమి తీర్చటానికి చాలినంత వ్యవసాయోత్పత్తి సాధించటం కష్టం.

మొత్తం వ్యాపారయిత ప్రదేశం పరిధిలో రాష్ట్రప్రభుత్వాలు, తమ ఉత్పత్తి పథకాలను నిర్వర్తించేందుకు ఇప్పటికే ప్రణాళికా సంఘం తాలూకు ఉన్నత నిపుణులు, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు ప్రారంభిస్తారు.

రాష్ట్రప్రభుత్వాలకు వ్యవసాయ ప్రణాళికల పథకాన్ని సమర్పించారు. తమ ప్రాంతాలలో అనువైన పంటలకు- సాంద్రవ్యవసాయ పద్ధతిని ఉపయోగించటానికి ప్రాధాన్యత నివ్వాలని కేంద్రం రాష్ట్రాలను కోరింది. ఎన్నికచేసిన కొన్నిపంటలను విస్తృతంగా పండించటానికి యీయాత్రు దేశాన్ని ఖండాలుగా విభజించే నిమిత్తం కేంద్రం ఈసూచన చేసింది.

సాంద్రవ్యవసాయ పద్ధతిని ప్రణాళికా సంఘం సార్వత్రికంగా ఆమోదించింది. 1975-76 నాటికి 15 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తిచేయాలని వ్యవసాయ విషయాల కార్యబృందం సూచించింది.

ప్రస్తుత ప్రణాళికలో కనబడిన లోటుపాటులను లెక్కలోకి తీసుకుని చతుర్థ ప్రణాళికకు ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని 12 కోట్ల టన్నులుగా పెట్టుకుంటున్నారు. (నాఫెడ్)

ఫూల్‌పూర్ ఉపఎన్నికకు ఎస్. ఎస్. పి. అభ్యర్థి

అలహాబాదు, అక్టోబరు 18: ఫూల్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి జరిగే ఉపఎన్నికలో పోటీ చేయటానికి సంయుక్త సోషలిస్టు పార్టీ తాలూకు కేంద్ర పార్లమెంటు సభ్యుడు సంతోషి శ్రీ సాలిగ్రామ్ శాస్త్రిని ఎస్. ఎస్. పి. పు నామినేటు చేసింది.

కృశ్చేవ్ సుగుణాలు గోముల్కా ప్రస్తావన

వార్సా, అక్టోబరు 18: పోలెండు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వ్లాడిస్లా గోముల్కా నిన్న 'నికితా క్రుశ్చేవ్‌లోని పలు సుగుణాల'ను గురించి మాట్లాడారు. గడచిన అకురాలు కాలంలో అయన పడవులమండి వైదొలగే అవకాశాన్నిగూర్చి క్రుశ్చేవ్ తమతో చర్చించారని శ్రీ గోముల్కా చెప్పారు. రష్యాలోని ఈ మార్పువల్ల తాము కొంతమంది ఆశ్చర్య పడుతున్నంత ఎక్కువగా ఆశ్చర్య పోవటం లేదని అయన పోలిష్—హంగేరియన్ మైత్రి సమావేశంలో తెలియచేశారు.

కమ్యూనిస్టు కూటమిలో అభిప్రాయ భేదాలు తెచ్చిపెడుతున్న కారణాలను తొలగించటానికి ఎటువంటిచర్య తీసుకున్నా తాము దానికి సాయపడతామని అయన తెల్పారు.

పోలెండు ప్రపంచ కమ్యూనిస్టు సమావేశ ఉద్దేశాన్ని సమర్థించిందని, సమర్థిస్తున్నదని, పోలిష్, హంగేరీ కమ్యూనిస్టుపార్టీలు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో సమైక్యతను పెంపొందించే కృషిని కొనసాగిస్తాయని అయన పోల్కొన్నారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, అక్టోబరు 17: ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అక్టోబర్ 20 వ తేదీన కర్నూలు వెడతారు. మర్నాడు శ్రీశైలం, గుంటూరుల్లో 23 తేదీకి తిరిగి వస్తారు.

సహకారశాఖ మంత్రి శ్రీ లోట రామస్వామి 23 వ తేదీలో కర్నూల్ వెడతారు. మర్నాడు గిద్దలూరులో రాష్ట్ర మద్యనిషేధం కార్యకర్తల సమావేశములో ఉపన్యసిస్తారు, శ్రీశైలంకూడా దర్శించి 25 వ తేదీకి తిరిగివస్తారు.

హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మదఖాన్ 23 వ తేదీనబల్లి సరసాపూర్ పల్లి 24వ తేదీకి తిరిగివస్తారు.

గ్రీసి హెచ్. గోపాలకృష్ణమూర్తి

హైదరాబాద్, అక్టోబర్ 18: శాసనాలు ప్రభుత్వ కళాశాలలో తెలుగు లెక్చరర్ శ్రీ సి.హెచ్. గోపాలకృష్ణమూర్తిని పాఠ్యపుస్తకాల జాతీయకరణ పథకానికి విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయములో భాషా సమీక్షకుడుగా నియమించారు.

విదేశీ నిపుణుల జీతాలకు పన్ను మినహాయింపు

బెంగుళూరు, అక్టోబరు 17: కేంద్ర ప్రభుత్వంచే కాంట్రాక్టుద్యోగ బృందం—ఆమోదించబడిన ఒక విదేశీ సాంకేతిక నిపుణునికి చెల్లించే జీతాన్ని 36 మాసాల పాటు పన్నునుంచి మినహాయిస్తున్న అదాయపుపన్ను చట్టంలోని ఒక నిబంధన పై కేంద్ర ప్రత్యక్ష సుంకాల సలహాసంఘం సమావేశం నే డిక్కడ చర్చించింది. ఈ సమావేశానికి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అధ్యక్షత వహించారు.

కావలెను

నీలగిరి తేయాకును మన ప్రాంతములో విక్రయించుటకు అన్ని పట్టణములలోను డిపో మేనేజర్లు కావలెను. రిటైర్డైనవారు కూడా అర్హులు. స్టాక్కుమీద మరియు ఆస్తిమీద రు. 1000/-ధరావత్తు చెల్లించలేనివారు దరఖాస్తు చేయనక్కరలేదు. M/S Victor Marshalls (India) Private Ltd 88; Mint Road, Bombay-1.

డాక్టర్ వృత్తి చేయండి!



నివాసప్రాంతంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి మెడిసిన్, గవర్నమెంటు రిజిస్టర్డు వారిచేతద్వారా డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOLOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY



తలనొప్పినుంచి తక్షణమైన నివారణ, పొందండి



అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అర్థంగా వైద్యుని లిఖిత యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

అనాసిన్‌లో మేలుగా కొట్టిన పోగొట్టే అనుమాని పదార్థముల కూడిక గలదు.

అనాసిన్, జ్వరమును తగ్గించును.

అనాసిన్, తలనొప్పిని కలగించే సూక్ష్మకారణమైన నరముల విసుగును నశింపచేయును.

అనాసిన్, తలనొప్పి, జ్వరమును, రుగ్మతలతో కలిగిన నీరసమును కూడా తీసివేయును.

Registered User: GEOFFREY MANNERS & CO. LTD.

2 మాత్రలు 13 న.పై. మాత్రమే

అనాసిన్

చాలా మూలికి ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

రాష్ట్రవార్తలు

గుత్తి గ్రంథాలయ వార్షికోత్సవం

గడియారం శేషశాస్త్రికి సన్మానం

గుత్తి, అక్టోబర్ 17: గుత్తి గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవాలు గత శని, ఆది వారాలలో జయప్రదంగా జరుపబడినవి.

మొదటిరోజు కార్యక్రమానికి శ్రీ కె. వి. వేమారెడ్డి అధ్యక్షత వహించగా శ్రీ కె. తిమ్మారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా శ్రీ గడియారం వేంకటశేష శాస్త్రి గార్కి సన్మానం జరుపబడినది. శ్రీ జంధ్యాల లక్ష్మీనారాయణ శాస్త్రి, శ్రీ కుక్కుటేశ్వరరావు లంధ్రవాఙ్మయ మహనీయుల్ని స్మరించారు. శేషశాస్త్రిగారు కవి సమ్మేళనమున కున్న ప్రాధాన్యతను వివరించారు. స్థానిక యువజన అభ్యుదయ కళాసమితివారు "వికుంఠాలు" అను నాటకమును, ఏక పాత్రాభినయమును ప్రదర్శించారు. శ్రీ కె. శ్రీనివాసులు వందనసమర్పణ చేశారు.

రెండవనాటి కార్యక్రమమునకు అనంతపురం జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ బరిమెల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. సీనియరు శ్రీ రమణమూర్తిని సన్మానించారు. శ్రీ చెరుకూరి కృష్ణయ్య, శ్రీ ఎస్. ఎ. గనిగార్లు పాటకచేరీ జరిపారు. "పట్టి" నాటక ప్రదర్శనను గుత్తి యువజన అభ్యుదయ కళాసమితివారు నిర్వహించారు. నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలలో గెలుపొందినవారికి శ్రీ రమణమూర్తి బహుమతులను ప్రదానంచేశారు.

ఇల్లెందుతాలూకా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

ఖమ్మం, అక్టోబర్ 17: ఇల్లెందు తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఖుటీపం తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి గ్రామకాంగ్రెస్ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీల అధ్యక్షులు, మున్సిపల్ కమిటీ సభ్యులు హాజరైనారు. శ్రీ కొండలరావుకు తాలూకాకాంగ్రెస్ వక్తృత్వ శ్రీ దమ్మిలాల్ స్వాగతంచెప్పారు. శ్రీయుతులు వర్రా దుర్గాప్రసాదరావు, మంగళ సత్యనారాయణ, లక్ష్మీదేవి వెంకటేశ్వరరావు, వర్రా లక్ష్మీనరసింహరావు, కోస్వల వెంకటేశ్వరరావుగార్లు తాలూకా సమస్యలను గురించి ప్రసంగించారు. శ్రీ దానరి వెంకట్రాములు సులువరం ఇనాం భైతుల సమస్యను ప్రస్తావించారు. ఈ విషయమై పరిషత్ అధ్యక్షులకు ఒక మెమొరాండం సమర్పించారు.

శాసనమండలిసభ్యులు శ్రీ హిరాలాల్ మోరియా ప్రసంగిస్తూ, ఎన్నికలముందు కార్యకర్తలు ఎంత ఉత్సాహంతో ఎలాచేస్తారో ఎన్నికల గడువాటకూడ అంత ఉత్సాహంతో నిర్మాణ కార్యక్రమాలపట్ల శ్రద్ధవహించటం అవసరమని పేర్కొన్నారు. పరిషత్ అధ్యక్షులు శ్రీ కొండలరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో నిర్మాణ కార్యక్రమాలు ఎన్నో జరిగినవనీ, జిల్లాపరిషత్తు, సమితులు గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరిస్తూ, కార్యకర్తలంతా ఇంకా ఉత్సాహంతో ముందడుగు వేయాలని కోరారు.

శ్రీ దమ్మిలాల్ వందనసమర్పణతో సమావేశం ముగిసింది.

కాకినాడ - రేణిగుంట ప్యాసింజర్ రైలు

కాకినాడ, అక్టోబరు 16: యూర్పుగోదావరిజిల్లా, కాకినాడ పట్టణ ప్రయాణికుల సంఘంవారు యీ నెల 1 వ తేదీన పోర్టు రైల్వేస్టేషన్‌లో "కాకినాడ – రేణిగుంట ప్యాసింజర్ రైలు"కు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రయాణికులసంఘం సూచనను అమోదించనందుకు దక్షిణ రైల్వే అధికారులకు సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ కృతజ్ఞతను వెల్లడిస్తూ, యీ రైలుకు "సదుకొండల రైలు" అని పేరు పెట్టవలసినదిగాను, యీ రైలును "ఫాస్ట్ ప్యాసింజర్"గా మార్చవలసిందిగాను కోరారు. మెయిన్‌లైనును కాకినాడమీదుగా మళ్లించే విషయంలో తమసంఘం విజయం సాధిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

శ్రీయుతులు బి. వి. ఎస్. పాత్రుడు ఎం. శ్రీరామమూర్తి, జె. అప్పారావు, పి. హెచ్. సీతాభరణం, పి. సీతాభద్రరావు, జి.వి.ఎస్. రాజు ప్రభృతులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం రీసర్చి డిగ్రీలు

హైదరాబాదు, అక్టోబరు 14: అంతర్జాతీయ న్యాయశాస్త్రం ((బాంబి 4)లో శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు, కామర్సుశాస్త్రం మర్కెంటైల్‌లా ((బాంబి 5) లో శ్రీ ఎం.వి. అప్పలనాయుడు, శ్రీ వి. సత్యనారాయణ, కంపారటివ్ కాన్‌స్టిట్యూషనల్‌లా (బాంబి 3)లో శ్రీ పి. వి. మార్కండేయులు ఎం. ఎస్. డిగ్రీలకు అర్హులైనట్లు ప్రకటించ వచ్చని ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ వారు తీర్మానించారు.

పాలకొల్లు, అక్టోబర్ 14:

గాంధీ జయంతి, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి జన్మదినోత్సవం సందర్భంగా ఈనెల 2 వ తేదీన ఇక్కడ అవినీతి నిరోధకసమితి ఏర్పాటు చేయబడినది. ఈ సమితికి కన్వీనరు శ్రీ ఎస్. కె. ఆచార్య ఈ సందర్భంగా జరిగినసభకు అధ్యక్షత వహించిన శ్రీ జె. నాగేశ్వరరావు మాట్లాడుతూ, సమితి సభ్యులుగా చేరవలసిందని యువకుల నుద్బోధించారు. (స్వ. వి.)

మహారాష్ట్ర ప్రదేశ్ గవర్నరు పదవి

విజయలక్ష్మి పండిట్ రాజీనామా

న్యూఢిల్లీ, అక్టోబరు 18: మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అపదవికి రాజీనామా ఇచ్చారు. రాష్ట్రపతి వారి రాజీనామాను ఆమోదించారు.

ఇచ్చురు ఈమె పూల్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీకి నిలబడతారు.

బ్రిటన్ ఆర్థికపరిస్థితి: త్వరలో ప్రభుత్వ ప్రకటన

లండన్, అక్టోబర్ 18: హెరాల్డ్ విల్సన్ ప్రభుత్వం త్వరలో ఆర్థికపరిస్థితిపై సంపూర్ణమైన ఒక ప్రకటన చేస్తుందని భావిస్తున్నారు.

బ్రిటన్‌లో కొత్తగా ఏర్పడిన లేబర్ ప్రభుత్వము పరిశీలించే మొదటి సమస్యలలో చైనా అణ్వస్త్రప్రయోగపరీక్ష, నాటో దానిదేశ అణ్వస్త్రబలం ఏర్పాటు ప్రతిపాదన ఉంటాయని విదేశాంగమంత్రి శ్రీ పాట్రిక్ గార్డన్ వాకర్ నిన్న తెలియచేశారు.

శాంతిరక్షణ: రష్యా అమెరికాల బాధ్యత

కోసిగిన్‌కు జాన్సన్ సందేశం

వాషింగ్టన్, అక్టోబర్ 18: అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్‌కు వేరు ఒక సందేశం పంపారు.

అందులో ఆయన ఈ ఉభయదేశాలకు ప్రపంచంలో శాంతిని సంరక్షించడం నిష్ఠయమైవున్న బాధ్యతనుగురించి శ్రీ కోసిగిన్‌ను హెచ్చరించారు.

ఇండొనీషియాలో విమాన ప్రమాదం

జకార్తా, అక్టోబరు 18: సోవియట్‌రష్యా నిర్మించి ఇచ్చిన ఆంటోకోవ్ – 12 రకం రవాణా విమానం దక్షిణ సుమత్రాలో పాలెంబంగ్ అనేచోటికి సమీపంలో ప్రమాదానికి గురియైన సందర్భంలో అందులో ప్రయాణం చేస్తున్న 60 మందిలోను 13 మంది నిహతులైనట్లు ఇక్కడికి చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

బర్మానుంచి శరణార్థులు

రంగూన్, అక్టో 18: 1332 మంది భారతీయ శరణార్థులతో "ఇస్లామీ" అనే స్టీమరు ఇచ్చటినుండి వేరు విశాఖపట్నానికి బయలుదేరింది.

ప్రత్యేకరైళ్లలో మదరాసుకు బియ్యం

మదరాసు, అక్టోబరు 18: మదరాసు నగరానికి రాష్ట్రంలోని తదితర అనసర ప్రాంతాలకు తంజావూరు జిల్లానుంచి బియ్యపు నిలవలను తరలించటానికి తక్షణ ఏర్పాట్లుచేయాలని రాత్రి యిక్కడ జరిగిన ఉన్నతాధికార సమావేశం నిర్ణయించింది. ఇద్దరు మంత్రుల పర్యవేక్షణలో యీఏర్పాట్లు జరుగుతవి.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం తదితర మదరాసు మంత్రులు యీ సమావేశానికి హాజరైనారు.

ఈ సమావేశం ముగిసిన పిమ్మట ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కురుసైనంత మామూళ్లు ముమ్మరంగా సాగుతున్న తంజావూరు జిల్లానుంచి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బియ్యపు నిలవలను నడపటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మదరాసు నగరానికి శీఘ్రంగా బియ్యాన్ని తరలించేందుకుగాను, ప్రత్యేక రైళ్లను నడపటానికి కూడా ఆలోచన జరుగుతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. మదరాస్ మంత్రులు శ్రీయుతులు ఆర్. వెంకట్రామన్, వి. రామయ్య యీ ఏర్పాట్లను అజమాయిషీ చేస్తారు.

చౌకధర దుకాణాలకు బజారు ధరలకు మధ్య ధరలలో గల అంతరాన్ని తగ్గించటానికి కేంద్ర ప్రభుత్వం యిదివరకే నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ అంతరం మూలంగా, చౌకధర దుకాణాల ముందు పెద్ద పెద్ద క్యూలలో జనం గంటలకొలది నిలబడటం జరుగుతున్నదని కేంద్రానికి విజ్ఞప్తి చేసినమీదట యీ నిర్ణయం జరిగినట్లు భావించబడుతున్నది. ఈ దుకాణాలనుంచి కొనుక్కున్న బియ్యాన్ని కొందరు అధిక ధరలకు అమ్ముతున్నట్లుగూడా అధికారుల దృష్టికి వచ్చింది.

బియ్యపు నిలవలు, చిన్నచిన్న కొనుగోలు దారులచే విస్తృతంగా సంపిణీ అయిపోవటం ద్వారా తరిగి పోకముందే ప్రభుత్వం త్వరత్వరగా వీలైనంత అధికమొత్తంలో ఆహార ధాన్యాలను సేకరించవలసి ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ బేరంలో నష్టం వచ్చినప్పటికి లెక్కచేయకుండా ప్రభుత్వం రంగంలోకి దూకాలని వీరు హెచ్చరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి మదరాసుకు ఎంతమొత్తాల్లో ఆహార ధాన్యాలు రవాణా అయినప్పటికీ దానితో నిమిత్తంలేకుండా రాష్ట్రంలోనే వీలైనంత పెద్దమొత్తంలో ధాన్యాన్ని సేకరించాలని నిపుణులు తెలిసినవారు చెప్తున్నారు.

కార్డుల పద్ధతి

సమాజంలోని బీదతరగతులకు ప్రతివారము కనీసపు నస్యలు లభించేటట్లు కుటుంబాలకు కార్డులు జారీచేసే పద్ధతిని ప్రవేశపెట్టాలని ఒక సూచన జరిగింది. ఈ పద్ధతి వల్ల సహకారసంస్థల మీద యిప్పుడు కనిపిస్తున్న పత్తిడి తగ్గగలదనీ, జనం పెద్ద పెద్ద 'క్యూ'లలో నిరీక్షించవలసిన అవసరం గూడా తప్పుతుందనీ భావించబడుతున్నది.

స్నేహితులకు నమస్కారాలు!
మీ ఫిలిప్స్ రేడియో డీలరుని నేను!

ఫిలిప్స్ ఫీలెట్టా డి-లక్స్

ఇంత ఇమిడికగా ఉండే, తక్కువ ధర సెట్ అంత సులభంగా
ఖచ్చితమైన ట్యూనింగ్‌ను ఎల్లా కలిగిస్తుందో?
రహస్యమంతా 300° ట్యూనింగ్ కోణంలోనే ఉంది

- వర్తులపు డయులును కత్తిరించి పొడవుగాపెడితే మీకు ఆశ్చర్యం కలిగే ట్యూనింగ్ వైశాల్యం కలిగిస్తుంది. అందంగా ఇమిడికైన క్యాబినెట్‌లో పెద్ద సెట్టులకుండే సౌకర్యమిది.
- అత్యుత్తమమైన ఔట్‌పుట్‌ను (2.5 వాటు) వాస్తవంగా సంతృప్తికరమైన వాల్యూమును కలిగిస్తుంది.
- ఇంటర్ పెరెన్స్ లేకుండా పాట్టు మరియు మీడియం వేవు శబ్ద గ్రహణానికి 2 లోపల నిర్మింపబడ్డ బిల్టిన్ ఏరియల్‌లు.

ఎంతటి స్వర విశిష్టత! ఎంత మంచి సెట్టుబడి!



మీ ఫిలిప్స్ రేడియో డీలరును అడగండి
సరియైన రేడియో సెట్‌ను తీసుకొని మంచి ప్రతిఫలాన్ని పొందడానికి ఇతరు మీకెప్పుడూ సహకరించడానికి అనుమతిస్తాడు. ప్రతి ఫిలిప్స్ డీలరు వద్ద ఫిలిప్స్ ఫ్యాక్టరీ తర్ఫీదు పొందిన శాస్త్రజ్ఞులుంటారు. నమ్మకమైన ఫిలిప్స్ విడిభాగాలను అమ్ముతారు.

మోడలు: బి3సిఎ17యు/02
ఎసి/డిసి మెయినులకు,
3 బేండ్ బ్యాండులు; 5 వాల్వులు
ప్రిసెట్ టోన్ కంట్రోలు
పికప్ కనెక్షను
వెల: రూ. 278/- లు
ఎక్స్‌టైజు సుంకంతో
(ఇతర పన్నులు అదనము)

PHILIPS

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
విశిష్టమైన శబ్దగ్రహణానికి ఫిలిప్స్ ఆంటెన్నా అదర్శమైన ఔట్‌డోర్ వారయులు

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, కడప
సిటీ ఎంపోరియం, రేడియో డీలర్లు, రాష్ట్రపతి రోడ్డు, కణుకు (వ. గో. జిల్లా)
సిటీ ఎంపోరియం, పవర్‌పేట, స్టేషన్ రోడ్డు, ఏలూరు (వ. గో. జిల్లా)
కే. యస్. కోసిగి అండ్ సన్స్, బొక్ బజార్, కర్నూలు
మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ వీధి, విజయవాడ
నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ
సాయినాథన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, నెల్లూరు
వాసవి జనరల్ స్టోర్సు, పోస్టు బాక్సు నెం. 22, తిమ్మంచర్ల (పి. ఒ.) గుంతకల్లు
విజయ అండ్ కో, మెయిన్ రోడ్డు, గుంటూరు
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం

గోల్డెన్ వర్జీనియా ... ... అధిక రుచి



NTN/35/d/Te
ACT

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703